
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 01, అక్టోబర్ 2025 16 పేజీలు




12లో...

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

- పీకల్లోతు కష్టాల్లో పాడి రైతులు
- మదర్ డెయిరీని ముంచిన సంస్థ
- గత లోపాలు ఆర్థిక సంక్షోభంలో నార్మల్
- మదర్ డెయిరీ పై రాజకీయ రగడ
- ఆర్థిక అభివృద్ధిపై కాంగ్రెస్ బిఆర్ఎస్ నేతల సవాళ్లు
- ఏడు బిల్లుల చెల్లింపులు పెండింగ్లోనే
- ఆస్తుల అమ్మకమే ఏకైక పరిష్కారం అంటున్న పాలకవర్గం
- విభేదిస్తున్న ప్రతిపక్షాలు
- పాడి రైతుకు దక్కని పాలకుల చేయుత
- డెయిరీ అభిరుద్ధి పై మోనం వీడని ప్రభుత్వం శీత కన్ను
- ఇంకెన్నాళ్లునేతల ఆధిపత్య పోరులో ఆగం మాగం

# దివాళా దిశగా మదర్ డెయిరీ




2 లో..

**భువనగిరి, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పాడి రంగానికి ప్రతీకగా నిలిచిన మదర్ డెయిరీ ఇప్పుడు దివాలా అంచున నిలబడింది. వందలాది గ్రామాల్లో రైతుల చెమటతో నిలదొక్కుకున్న ఈ సంస్థ, అనవసర రాజకీయ జోక్యాలు, సంస్థాగత లోపాలు, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కుప్పకూలే దిశగా సాగుతోంది.

**రైతులపై తీవ్ర ప్రభావం..**

ప్రతి 15 రోజులకు ఒకసారి వాడి రైతులకు చెల్లించాల్సిన బిల్లులు ఏడు విడతలుగా నిలిచిపోయాయి. దింతో రైతులు అప్పులపాలు అవుతూ, పశువుల పోషణకు కూడా డబ్బులు సర్దుబాటు చేసుకోలేకపోతున్నారు. అనేక గ్రామాల్లో పాల సేకరణకు రైతులు నిరాకరిస్తూ నిరసనలు చేస్తున్నారు. ఇటీవల మోత్కూరు మండల కేంద్రంలో పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ అక్కడి పాల శీతలీకరణ కేంద్రానికి పాడి రైతులు తాళం వేసి నిరసన తెలిపిన సంఘటనలు సైతం లేకపోలేదు.

**ప్రభుత్వం జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వులతో మరింత ఊబిలోకి ..**

ఇటీవల ప్రభుత్వ సంస్థలకు పాలు, నెయ్యి సరఫరా నిలిపివేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో మదర్ డెయిరీ నెలకు వచ్చే కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయింది. ఇది రైతుల బకాయిల చెల్లింపులపై మరింత భారమైంది.

**పాలకవర్గంలో గందరగోళం..**

డెయిరీలోని పాలకవర్గ సభ్యుల్లోనే మెజార్టీ సభ్యులు ఆస్తుల అమ్మకాలకే మొగ్గుచూపుతోంది. హైదరాబాద్,




# ఒంటరి పోరుకు..సై

- సింగిల్గా పోటీ చేసేందుకు రాజకీయ పక్షాలు రెడీ
- అన్ని స్థానాల్లో పోటీకి బిజెపి నిర్ణయం
- సంక్షేమ పథకాల ఇంటింటి ప్రచారంపై కాంగ్రెస్ ఫోకస్
- బాకీ కార్డు ప్రచారం చేసేందుకు బిఆర్ఎస్ కార్యాచరణ

2 లో..

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణకు గాను షెడ్యూల్ ప్రకటించడంతో ప్రధాన రాజకీయ పక్షాలు పక్కా వ్యూహాలతో, ప్రచారాస్త్రాలతో కార్యాచరణ రూపొందించుకొని స్థానిక సమరంలోకి దూకేందుకు సిద్ధమవుతున్నాయి. పార్టీలకు కలిసి వచ్చే అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రచారం చేసేందుకు దృష్టి సారించాయి. అక్టోబర్ 9న నోటిఫికేషన్ ప్రకటించే లోపు అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల్లో అనుసరించాల్సిన



2వ పేజీలో..

# పంచాయతీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు

- నోడల్ అధికారుల నియామకం
- ఎన్నికల సిబ్బందికి కొనసాగుతున్న శిక్షణ

**ఎన్నికల నిర్వహణకు శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 30 :**

గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నోడల్ అధికారులతో ఆమె సమావేశమయ్యారు. ఎన్నికల నిర్వహణ విధులకు నియమించబడిన ఉద్యోగుల పూర్తి డేటాను తక్షణమే సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి డిఈఓ బిక్షపతిని ఆదేశించారు. ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ

## దివాలా దిశగా

**(మొదటి పేజీ తరువాయి..)**

రంగారెడ్డి, నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న డెయిరీ భూములను అమ్మే ప్రయత్నాలు జరిగాయి. ఫిబ్రవరి మొదటి వారంలో జరిగిన పాలకవర్గ సభ్యుల సమావేశంలో సైతం డెయిరీ కి సంబంధించిన భూములను అమ్మేందుకే మొగ్గు చూపినట్లు విశ్వసనీయంగా తెలిసింది. రైతుల కష్టార్జిత ఆస్తులను అమ్మడం అంటే వారి భవిష్యత్తును పణంగా పెట్టడమే అంటూ విపక్షాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నాయి.ప్రభుత్వం ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తోందని పాడి రైతులు ఆరోపిస్తున్నాయి.

**ఆర్‌సిఎస్ కమిషన్ దర్యాప్తు..**

రాష్ట్ర సహకార చట్టం పరిధిలోని నిబంధనలను విస్మరించి తప్పుడు గణాంకాలు సృష్టించి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డరన్న ఆరోపణలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు సమగ్ర విచారణ జరిపేందుకు రాష్ట్ర కోఆపరేటివ్ కమిషనర్ రంగంలోకి దిగినట్టు తెలుస్తుంది.తప్పుడు లెక్కలు, కాకి లెక్కల వ్యవహారాలపై ఆర్‌సిఎస్ కమిషన్ సుదీర్ఘ దర్యాప్తు ప్రారంభించింది.తప్పుడు నివేదికలు సమర్పించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అధికార వర్గాలు చెబుతున్నాయి.గతంలో తీసుకున్న అనవసర రుణాలు, వ్యయం నియంత్రణలో లోపాలపై ప్రత్యేక దృష్టి పెట్టనుంది.

**ప్రస్తుత నెలకొన్న సంక్షోభం పై రాజకీయ రగడ..**

బిఆర్ఎస్ పాలనలోనే డెయిరీని దివాలా కెక్కించరంటూ కాంగ్రెస్ నేత లు ఆరోపణలు చేస్తుంటే ప్రస్నుత ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పాడి రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వంమే నిరక్ష ్యం చూస్తుందని బిఆర్ఎస్ నేతలు ప్రతి ఆరోపణలు చేస్తున్నారు,డెయిరీ ని ప్రైవేటీకరణచేసే కుట్ర జరుగుతోందని పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు.

**రైతులు, కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకం..**

రైతులకు చెల్లింపులు జరగకపోతే పశువులను అమ్మేయడం తప్ప వేరే దారి లేదని వారు అంటున్నారు.వందలాది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదంలో ఉన్నారు.మదర్ డెయిరీని మూసివేస్తే మాకు జీవనాధారం ఉండదని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

**రైతు సంఘాల అభిప్రాయాలు ఇలా ...**

ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించకపోతే, మదర్ డెయిరీ పూర్తిగా కుప్పకూలే ప్రమాదం ఉంది.. రైతుల నమ్మకం కోల్పోతే, పాడి రంగం మొత్తం క్షీ ణిస్తుందని పోలవరం మేధావులు అభిప్రాయపడుతున్నారు. మదర్ డెయిరీ మూసివేతతో ప్రైవేట్ కంపెనీల ఆధిపత్యం పెరిగి, రైతులు మరింతగా నష్టపోతారు.

**పరిష్కారాల మార్గం..**

పాడి రైతులకు చెల్లించాల్సిన రైతుల బకాయిలను తక్షణమే చెల్లించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి ఆపన్న హస్తం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆదిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని పాడి రైతులు గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్నారు

**పారదర్శక ఆడిట్..**

గత పాలకుల అక్రమాలు బయటపెట్టడంతోపాటు నాణ్యత పెంపు, బ్రాండింగ్, ప్రైవేటు డెయిరీలతో పోటీకి దిగడం.సహకార రంగం ఉద్దేశాన్ని కాపాడుతూ మదర్ డెయిరీని పునరుద్ధరించడం,ప్రభుత్వం మోనం వీడి పాడి రైతులకు, కార్మికులకు చేయూతనిస్తుందా? లేక మదర్ డెయిరీ మూసివేతతో పాడి రంగ చరిత్రలో మరొక దుర్ఘటన లెక్కన మిగిలిపోతుందో వేచి చూడాల్సిందే.

**నెయ్యి సరఫరా నిలుపుదలతో మరిన్ని కష్టాలు..**

మదర్ డెయిరీ సంస్థ ఇప్పటికే రూ.70 కోట్ల మేర నష్టాల్లోఉన్నది. సంస్థకు యాదగిరిగుట్ట దేవస్థానం అతి పెద్ద ఆదాయవనరు. సుమారు నలభై సంవత్సరాలుగా గుట్టలో లడ్డూలు,ఇతర ప్రసాదాలకు డెయిరీ నెయ్యినే వినియోగిస్తున్నారు. నార్మల్ నుంచి ఒక్క గుట్టకే నెలకు 30 టన్నుల నెయ్యి సరఫరాఅవుతున్నది. ఇందుకుగాను రూ.18 కోట్ల వరకు దేవస్థానంచెల్లిస్తున్నది. ఈ ఏడాది నెయ్యి నాణ్యతపై పరీక్షలు కూడానిర్వహించారు. అందులో స్వచ్ఛమైన నెయ్యిగా ఎఫ్ఎస్ఎతేల్చింది. అయినప్పటికీ ఇప్పుడు మరో సంస్థకు ప్రభుత్వం అప్పగించడంతో డెయిరీ మరింతచతికిలపడే ప్రమాదం దాపరించింది.అంతేకాకుండా నార్ముల్కు పాల సరఫరా చేసే రైతుల్లో 70 శాతం మంది యాదాద్రి జిల్లాకు చెందిన వారే ఉన్నారు. సంస్థదివాలా తీస్తే రైతులకు తీవ్ర ఇబ్బందులు తప్పవు.

**దశాబ్ద కాలం నుంచే సంక్షోభంలోకి..**

2014 15 ఆర్థిక సంవత్సరం మధ్యకాలంలో వరకు లాభాల్లో ఉన్న మదర్ డైరీ గడిచిన పదేళ్ల కాలం నుంచి నష్టాల ఊబిలో చిక్కుక పోయింది..2015-16 సంవత్సరంలో 8,12,58,578,2016-17 సంవత్సరంలో 2,11,47,520, 2017-18 సంవత్సరంలో 2,24,83,176,2018-19 సంవత్సరంలో 1,98,33,139,2019-20 సంవత్సరంలో 3,08,79,584,2020-21 సంవత్సరంలో 1,92,33,229,2021-22 సంవత్సరంలో 3,67,02,301,2022-23 సంవత్సరంలో 4,52,17,923,2023-24 సంవత్సరంలో 7,48,33,021మొత్తం (2015-16 నుంచి 2023-24 సంవత్సరాల మధ్య కాలంలో సుమారుగా 35,15,88,471 రూపాయలు నష్టాల్లో ఉన్నట్లు మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి విలేకరుల సమావేశాల్లో వివరాలు వెల్లడించారు. ఇదే 2015 16 సంవత్సరాల మధ్య కాలం నుంచి మొదలుకొని 2023 24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 6 కోట్ల 39 లక్షల 57వేల 289 రూపాయలు లాభాల్లో ఉన్నట్లు ,అందుకుగానును రెండు కోట్ల 52 లక్షల 18వేల 970 రూపాయలను ఇన్కమ్ టాక్స్ కట్టినట్లు బుక్ అడ్జస్ట్మెంట్ తప్పుడు లెక్కలతో మదర్ డెయిరీ మనుగడను ఇవాళ తీయించారని ఆరోపిస్తూ అందుకు సంబంధించిన గణాంకాల పట్టికను చైర్మన్ వెల్లడించారు . వాస్తవంగా 200304 సంవత్సరం నుంచి మొదలుకొని 2014 15 ఆర్థిక సంవత్సరం మధ్యకాలంలో మదర్ డెయిరీ 10 కోట్ల 95 లక్షల 37వేల,66 రూపాయల లాభాల్లోనే ఉన్నట్లు చైర్మన్ వివరించడం గమనార్హం.

## పంచాయతీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు

**(మొదటి పేజీ తరువాయి..)**



చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను సవ్యంగా నిర్వహించడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వవద్దని ఆమె ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు, శాఖల ద్వారా నిర్వహించే ఇతర పనులను సైతం ఎలాంటి జాప్యం లేకుండా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా నోడల్ అధికారుల వారిగా వారు చేయవలసిన విధులపై సన్నద్ధతను,కార్యచరణ ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ గ్రామ పంచాయతీ ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు వారి విధులకు సంబంధించి చెక్ లిస్ట్ ను రూపొందించుకోవాలని ,ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సంబంధించి అన్ని కేటగిరిలలో పూర్తి వివరాలతో డేటాను వెంటనే సమర్పించాలని, 20 శాతం ఉద్యోగులు రిజర్వులో ఉండేలా చూడాలని, పోలింగ్ పర్సనల్ కు సంబంధించిన అంశాలన్నీ ముందే చూసుకోవాలని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ లు అందరికీ శిక్షణ ఇవ్వాలని, ఎన్నికల సామాగ్రీ ని సామాగ్రి నోడల్ అధికారి ముందే తనిఖీ చేసుకోవాలని ,నామినేషన్లకు సంబంధించిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో కనీస మోలిక వసతుల కల్పన ,కౌంటింగ్ ఏర్పాట్లు, కౌంటింగ్ సిబ్బంది నియామకం వంటి వాటిపై సంబంధిత నోడల్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జెడ్పి సిఈఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**భువనగిరి రూరల్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

భువనగిరి మండలం జమ్మాపూరం గ్రామంలో మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్ని పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేసి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఒంటరి పోరుకు సై

**(మొదటి పేజీ తరువాయి..)**

వ్యూహాలపై ఆయా పార్టీలలో చర్చలు కొనసాగుతున్నాయి. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి, వామపక్షాలైన సిపిఎం, సిపిఐ లు మేనిఫెస్టో రూపొందించుకొని ప్రచారాలకు సిద్ధమవుతున్నా యి. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ఇంటింటి ప్రచారము నిర్వహించి లబ్ధి పొందేందుకు కార్యచరణ రూపొందించుకొని ముందుకు సాగనుంది. మెజార్టీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులకు గెలుపొందేలా వ్యూహరచన చేస్తున్నారు. ఆయా జిల్లాల ఇన్చార్జి మంత్రులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని ముఖ్య నేతలు, కార్పొరేషన్ చైర్మన్లు అభ్యర్థుల గెలుపుకు అహర్నిశలు శ్రమించాలని, వారికి కీలక బాధ్యతలు అప్పగించేందుకు పార్టీ నిర్ణయించింది. పార్టీ నేతల మధ్య విభేదాలు ఉంటే వారిని సమన్వయపరిచి అభ్యర్థుల గెలుపుకు అంతా ఐక్యంగా పనిచేసేలా చర్యలు తీసుకోనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు లేని చోట మోక్ష నాయకులకు, జిల్లా ఇన్చార్జి మంత్రులకు బాధ్యతలను అప్పగించనున్నారు. వీరంతా అభ్యర్థుల గెలుపుపై దృష్టి సారించాల్సి ఉంటుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. నల్లగొండ, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎంపీలు ఉన్నారు. ఒక సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మాత్రమే ప్రతిపక్ష పార్టీ. మిగిలిన అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎంపీలు ఉన్నారు. వారంతా తమ భుజస్కందాలపై వేసుకొని అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేయాలని పార్టీ అధిష్టానం ఆదేశించింది. అభిప్రాయ భేదాలు విడనాడి ఐక్యతతో సమిష్టిగా పార్టీ నేతలు అంతా పనిచేసేలా బాధ్యత పిసిసి చూసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షినటరా జన్ సూచించినట్లు తెలుస్తోంది. బిజెపి, భారత రాష్ట్ర సమితి అభ్యర్థులను గట్టిగా ఎదుర్కొని గెలుపొందేలా వ్యూహరచన కాంగ్రెస్ చేస్తుంది. కాంగ్రెస్ మాత్రం ఒంటరిగానే అన్ని స్థానాల్లో పోటీ చేసేలా చర్యలు తీసుకుంటుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 766 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. 73 జెడ్పిటిసి స్థానాలు ఉన్నాయి. 1782 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటన్నింటిలో ఒంటరిగానే కాంగ్రెస్ పోటీ చేయనుంది. అవకాశాన్ని బట్టి కొన్నిచోట్ల వామపక్షాలతో పొత్తు పెట్టుకునే అవకాశం లేకపోలేదు. ఇది ఇలా ఉండగా బిజెపి కూడా అన్ని స్థానాల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు నిర్ణయించుకుంది. బిజెపి జిల్లా, మండల స్థాయిలో పార్టీ కమిటీల ఎన్నిక పూర్తి చేసింది. రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేశారు. భారత రాష్ట్ర సమితి ప్రభావము తగ్గిందని బిజెపి నేతలు భావిస్తూ కాంగ్రెస్కు గట్టి పోటీ ఇచ్చేది బిజెపి అని అంటున్నారు. లోక్సభ ఎన్నికల్లో 8 ఎంపీ స్థానాలలో బిజెపి గెలిచింది. ఎఇటీవల బిఆర్ఎస్ విడుదల చేసిన బాకీ కార్డును రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారంలోకి తీసుకుపోవాలని పార్టీ నిర్ణయించింది. బాకీ కార్డును స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచార అస్త్రంగా ఉపయోగించనుంది. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కార్డు రూపంలో ప్రచారం చేయనున్నారు. యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులను విస్తృతంగా ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తుంది. మహిళలకు రూ.2,500 పించను, 4000 రూపాయలు నిరుద్యోగ భృతి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రచార ఎజెండాలో చేర్చి ప్రచారం ప్రారంభించేందుకు పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు ప్రచార బాధ్యతలను చేపట్టి పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కార్యాచరణ రూపొందించారు. వామపక్షాలు కూడా బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేసి సత్తా చాటుకునేందుకు సిద్ధమవుతున్నారు. వామపక్షాలు ఒంటరిగా పోటీ చేస్తాయా, కొన్నిచోట్ల కాంగ్రెస్తో పొత్తు పెట్టుకుని పనిచేస్తాయా అనేది తేలాల్సి ఉంది. ఏది ఏమైనాప్పటికీ రాజకీయ పక్షాలు మాత్రం ఎన్నికల సమరానికి అన్ని రకాల వ్యూహాలతో సిద్ధమవుతున్నారు. కాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ గాను నోడల్ అధికారుల నియామకం చేశారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పటిష్టంగా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఇప్పటికే ఆర్వోలకు, ఏఆర్ఓలకు శిక్షణ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు. నేడు మండలాల్లో పిఓ, ఓపిఓలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. సూర్యాపేట జిల్లాస్థాయిలో వివిధ శాఖలకు సంబంధించిన 15 మంది జిల్లా అధికారులను వివిధ కార్యకలాపాలకు నోడల్ అధికారులు గా నియమిస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా ఎన్నికలకు సంబంధించి వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు నోడల్ అధికారులను నియమించారు. అప్పజెప్పిన బాధ్యతలను నోడల్ అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

మొదటి దశలో సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గం లోని 11 మండలాల్లో 112 ఎంపీటీసీ స్థానాలకు, 11 జడ్పిటిసి స్థానాలకు పోలింగ్ జరగనుంది. రెండో దశలో కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలోని 12 మండలాల్లో 123 ఎంపీటీసీ స్థానాలకు 12 జెడ్పిటిసి స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. రెండు దశల్లో జరిగే 235 ఎంపీటీసీ, 23 జడ్పిటిసి స్థానాలకు 1272 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక సూర్యాపేట జిల్లాలో గ్రామ పంచాయతీల విషయానికొస్తే సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలో రెండో దశలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ 11 మండలాల్లోని 249 గ్రామపంచాయతీలలో 2,218 వార్డులకు పోలింగ్ జరుగుతుంది. మూడో దశలో కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గం 12 మండలాల్లో 237 గ్రామ పంచాయతీలకు 2,170 వార్డులకు పోలింగ్ జరగనుంది. జిల్లాలోని 486 గ్రామపంచాయతీలకు,4,388 వార్డులకు పోలింగ్ నిర్వహించేందుకు 4,403 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా అధికారులు ఐదు దశల్లో నిర్వహించే ఎన్నికలకు సంబంధించి మండలాలు, గ్రామపంచాయతీలను నిర్ణయించి పోలింగ్ కేంద్రాలను సైతం సిద్ధం చేశారు. ఒకవైపు రాజకీయపక్షాలు ఎన్నికల వ్యూహరచనలో నిమగ్నం కాగా మరోవైపు అధికార యంత్రాంగం పకడ్బందీగా ఎన్నికల నిర్వహణలో తల మునకలైంది.

## ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల్లో పారదర్శకత కల్పించాలి

చిట్యాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికలలో ఉపాధ్యాయులకు విధులు కేటాయించేటప్పుడు సీనియారిటీ మరియు పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని టి ఎస్ యూ టి ఎఫ్ చిట్యాల మండల నాయకులు కోరారు. మండల కేంద్రంలో నిర్వహించిన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు శిక్షణ కార్యక్రమంలో వారు గౌరవనీయులైన సహాయ ఎన్నికల అధికారి, మండల విద్యాధి కారి లకు ఈ విషయాన్ని ప్రస్తావించారు. విద్యాశాఖ ఉపాధ్యాయులకు ఎన్నికల విధులు మండల విద్యాధికారి గారి ప్రమేయం లేకుండా ఉత్తర్వులు రావడం సరికాదని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయ సిబ్బందికి విధుల కేటాయింపు ఎల్లప్పుడూ ఎం ఈ ఓ సూచనల ప్రకారమే జరగాలని, ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో గారు స్పందిస్తూ, ఇలాంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యూ టి ఎఫ్ చిట్యాల మండల అధ్యక్షుడు ఏశమల్ల నాగయ్య, ఉపాధ్యక్షులు రంగా రామలింగయ్య, జానకి, పూర్వ అధ్యక్షుడు బొప్పని యాదయ్య, కార్యదర్శులు చంద్రశేఖర్, శ్రీనివాస్, షంబయ్య, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్ పై అవగాహన సమావేశం

చిట్యాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త



మండల ప్రత్యేక అధికారి శ్రవణ్ అధ్యక్షతన, చిట్యాల ఎంపీడీవో కార్యాలయంలో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లపై అవగాహన సమావేశం జరిగింది. మండలంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏ పి ఎం, ఐ సి డి ఎస్ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. ఏం ఎస్ ఓ శ్రవణ్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు లేదా ఇతర కారణాల వల్ల చదువు మానేసిన వారు, పదో తరగతి ఫెయిల్ అయిన వారు, ఇంటర్ చదవలేకపోయిన వారు, ఇంటర్ ఫెయిల్ అయిన వారిని గుర్తించి ఓపెన్ స్కూల్‌లో చేర్పించాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి కనీసం ఐదుగురిని నమోదు చేయాలని కోరారు. ఎంపీడీవో జయలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి సమభావన సంఘం నుండి కనీసం 100 అడ్మిషన్లు సాధించేలా కృషి చేయాలని వి ఓ ఏ లను ఆదేశించారు. మండల విద్యాధికారి సైదా నాయక్ మాట్లాడుతూ, ఓపెన్ టెన్త్‌కు 14 సంవత్సరాలు, ఓపెన్ ఇంటర్‌కు 15 సంవత్సరాలు నిండినవారు అర్హులు అని తెలిపారు. దరఖాస్తుకు అవసరమైన సర్టిఫికెట్లు సమర్పించాలని సూచించారు. మండలంలో ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ జెడ్పిహెచ్ఎస్ చిన్నకాపర్తిలో ఉందని, వివరాల కోసం సహాయక కోఆర్డినేటర్ చంద్రశేఖర్ 9441291637 ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు రామ్ మోహన్, శ్రీనయ చారి, వెంకట్ రెడ్డి, యాదయ్య, వి ఓ ఏ లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## దసరా రోజున మాంసం దుకాణాలు బంద్

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 30** అక్టోబర్ 2న గాంధీ జయంతి కావడంతో నార్కట్పల్లి మండలం, పట్టణ కేంద్రంలో మాంసం దుకాణాలు బంద్ చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి సుభాన్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లం ఘిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించింది. గ్రామపంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ చేపట్టి గాంధీ జయంతి పవిత్రతను కాపాడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొంది, అదే రోజున దసరా కావడంతో మాంసం ప్రియులు నిరాశ చెందుతున్నారు.

## జీరో ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త,

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి విగ్రహం ఎమ్మెల్యే వీరేశం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారి



విగ్రహం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్టంగూ రు మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ ఎడ్ల పెద్ద రాములు, మిట్టపల్లి శివశంకర్, చౌగోని రవి, నంద్యాల వెంకటరెడ్డి, ముక్కాముల శేఖర్ , కక్కిరేణి సైదులు గౌడ్ పాల్గొన్నారు.

## దుర్గాదేవిగా అమ్మవారు దర్శనం


కట్టంగూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త,



శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు దుర్గాష్టమి సందర్భంగా శ్రీ దుర్గాదేవిగా అమ్మవారు దర్శనం ఇస్తున్నారు. మండల కేంద్రంలో శ్రీ సాయి మణికంఠ దేవాలయంలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి కొటారు సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ మహాకాళీ నుదుటి నుంచి ఉద్భవిం చినదే దుర్గాదేవి అని, అందుకనే కనకదుర్గమ్మను కాళీ, చండీ, రక్తబీజగా పూజిస్తారు. దుర్గాదేవి ఆరాధన వల్ల దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షస బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ నమ్మకమన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కట్టంగూరు మాజీ సర్పంచి జెల్లా అంజమ్మ ముత్తిలింగయ్య, మన్నెం ఆంజనేయులు, మన్నెం సైదమ్మ, సాయి చరణ్, తంతెనపల్లి కళ్యాణి, ఆకుల సోమేశ్వర్ దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## దుర్గామాత ప్రత్యేక పూజలో మాజీ ఎమ్మెల్యే...

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 30



నార్కట్పల్లి కనకదుర్గ కాలనీ 13వ వార్డులో నెలకొల్పబడినటువంటి దుర్గామాత మండపాలను నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిలమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నవరాత్రి ఉత్సవాలు అందరూ కలిసిమెలిసి జరుపుకోవడం ఎంతో ఆనందదా యకమని అన్నారు. కమిటీలుగా ఏర్పడి నిర్వహించే కార్య క్రమానికి ప్రజలు వ్యాపారస్తులు నాయకులు సహకరించి నందుకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కమిటీ సభ్యులు ఆయనని శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, యానాల అశోక్ రెడ్డి, దుబ్బాక శ్రీధర్, బొబ్బలి దేవేందర్, పుల్లెంల మహేష్, నడింపల్లి మహేష్, బిఆర్ఎస్ యువజన మండల అధ్యక్షుడు పుల్లెంల వెంకట్, మట్టి పల్లి రాజు, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## నేరేడుచర్ల లో రోడ్డు ప్రమాదం

### డివైడర్ ను ఢీ కొట్టిన కారు

### ఒకరు మృతి మరో ఇరువురికి తీవ్ర గాయాలు





**నేరేడుచర్ల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నిమ్మ తోట తనుజ్ కుమార్ (27) మృతి చెందగా మరో ఇరువురికి తీవ్ర గాయాలైనట్లు నేరేడుచర్ల ఎస్ ఐ రవీందర్ తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్ టి ఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం ధర్మవరపాడు కు చెందిన ఫోటోగ్రాఫర్ నిమ్మ తోట తనుజ్ కుమార్ గరిడేపల్లి లో ఫోటో ఈవెంట్ మాట్లాడడం కోసం సోమవారం రాత్రి 1100 గంటల సమయంలో ఏపీ05 ఎఫ్ ఏ0299 గల కారులో అతని స్నేహితులైన షేక్ నహీం, మాసిబోయిన నరహరి, తోము లోకేష్ లు కలసి గరిడేపల్లి కి వచ్చి అక్కడ ఈవెంట్ గురించి మాట్లాడుకున్నారు. మంచినీళ్ల కోసం నేరేడుచర్లకు సుమారు తెల్లవారుజామున 3:15 గంటలకు రాగా అప్పుడే షాపు తీస్తున్న ఒక టీ స్టాల్ వద్ద ఆగి లోకేష్ ను కారు నుండి దింపి షాపు తీసిన తరువాత మంచినీళ్లు తీసుకో నేను యూటర్న్ చేసుకొని వస్తానని మృతుడు కారు నడుపుకుంటూ యు టర్న్ గురించి మిర్యాలగూడ వైపు వెళుతూ హెచ్ పి పెట్రోల్ బంకు వద్దకు రాగానే కారుని అతివేగంగా నడపడం వల్ల అదుపుతప్పి కారు డివైడర్ కు ఢీ కొట్టింది. తనుజ్ కుమార్ కి తలకి ఇతర చోట్ల గాయాలు కాగా అక్కడికక్కడే చనిపోయినట్లు తెలిపారు. కారులో ఉన్న నహీం నరహరి లకు తీవ్ర గాయాలు కాగా వారిరువురుని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని సోదరుడు నిమ్మ తోట తరుణ్ గోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. డివైడర్ ను అతివేగంగా ఢీకొట్టడంతో కారు ఇంజన్, కారు బాడి వేరువేరుగా పడిపోయాయి కారు మొత్తం ధ్వంసం కావడంతో ప్రమాదం విషయం తెలిసిన స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి ప్రమాదం గురించి చర్చించుకున్నారు

## దుర్గామాత మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం....

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 30



నార్కెట్‌పల్ పట్టణ కేంద్రంలో శ్రీ దుర్గాదేవి శరణ్‌నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, దసరా గుడి కమిటీ ఆధ్వర్యంల నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగటి మల్లికార్జునరెడ్డి మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు, ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని, నార్కెట్‌పల్ పట్టణ ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో దసరా ఉత్సవాలు జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. మాజీ లీశిగిది లు పుల్లేంల ముత్తయ్య, దుబ్బాక శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వడ్డెగోని నర్సింహా, అల్లుబెల్లి వివేకానంద రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, మాజీ సర్పంచ్ బాణాల భాస్కర్ రెడ్డి, గురు స్వామి వడ్డేపల్లి నాగరాజు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, నడింపల్లి నాగరాజు, ఎల్లంలా అశోక్, జాల సైదులు యాదవ్, పాశం సత్తి రెడ్డి, లింగాల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

**కోదాడ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపాలని నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ మాజీఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మంగళవారం ఆయన నివాసంలో జరిగిన కోదాడ మండల పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలన్నారు.ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నట్టేటముంచిందన్నారు.అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, మహిళలను,నిరుద్యోగులను,సబ్బండ వర్గాలను మోసం చేసిందన్నారు.స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో ఆభర్థులను ఎన్నుకోవాలని అన్నారు.ప్రజలకు రేవంత్ చేస్తున్న మోసాలను,అమలుగాని హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని అర్థమయ్యేలా వివరించాలన్నారు.అధికారం సాధించాలని గ్రామాల్లో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ, అభ్యర్థులను భయపెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని,వారి బెదిరింపులకు భయపడొద్దని



అండగా ఉంటానని,ఎంతకైనా వెనుకాడభోమని, పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందడుగు వేయాలన్నారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారని,ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని, రాభోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు కావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని, ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మాజీ సర్పంచులు గడుపూడి శ్రీకాంత్, దొంగల లక్ష్మినారాయణ,పొట్టా విజయ్‌కిరణ్,మాజీ పిఏసియస్ చైర్మన్ ముత్తవరపు రమేష్,మాజీ ఎంపీటీసీ గంటా శ్రీనివాస్,మండల నాయకులు దొంతగాని అప్పారావు,బాలేబోయిన వేలాద్రి,అన్నెం వెంకటరెడ్డి,జిల్లా బోసుబాబు,ఉదయ్,కుక్కడపు ఖాజా, కంబాల జగ్గయ్య,గాదె వీరారెడ్డి,కాకుమాను కోటిరెడ్డి,గ్రామశాఖల అధ్యక్షులు,మండల నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అనంతగిరి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం,సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం.ఆనందం,బాల్యం,స్మృతులు,కరచాలనాలు,చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో గుంజేడు దేవాలయ అవరణం కోలాహలంగా మారింది.ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-1999 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది.మూడు దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు,ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు,సహధర్మచరినిలుగా కొందరు,వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది



విద్యార్థులకు ఆలోచన కలిగింది.ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి.వచ్చిన పూర్వ విద్యార్థులు అందరూ పాఠశాలలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు.ఈ కార్యక్రమంలో ఆనాటి అధ్యాపకులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్నాధపురం లో అన్న ప్రసాద వితరణ

**మునగాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని జగన్నాథపురం లో దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా అన్నదానం గొప్పది అన్నారు.దేవీనవరాత్రి ఉత్సవాల్లో ఎనిమిది రోజులపాటు విశిష్ట పూజలు నిర్వహించి నేడు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.నవరాత్రి ఉత్సవాలు అమ్మవారు ప్రతిరోజు వివిధ రూపాల్లో భక్తులకు దర్శన మిస్తుందన్నారు.అమ్మవారి పూజ కార్యక్రమంలో పలువురు పీఠం మీద కూర్చొని పూజా కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు.అలాగే మహిళలు కోలాట ప్రదర్శనలతో సందడి వాతా వరణం లో గ్రామంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. ఈకా ర్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవిగా భక్తులకు దర్శనం

**నడిగూడెం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
దేవీ నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు మంగళవారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు దంపతులు పీటలపై కూర్చోగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. నడిగూడెం,రామాపురం,చాకిరాల,సిరిపురం,తెల్లబెల్లి,శ్రీరంగాపురం, రత్నవరం,వల్లపురం తదితర గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.కోరిన కోరికలు తీరాలని అమ్మవారిని ప్రార్థించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**రాజాపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



రాజపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన నవరాత్రి ఉత్సవాల దుర్గా అమ్మవారి వద్ద మంగళవారం గౌట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ గౌటే లక్ష్మణ్ పద్మ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించి సంతోషంవ్యక్తం చేశారు.అంతకుముందు అమ్మవారి వద్ద గౌడ లక్ష్మణ్ పద్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఊట్కూరు అశోక్ గౌడ్,అంకతి బాలయ్య, జిల్లా బిక్షపతిగౌడ్,దాచేపల్లి శ్రీనివాసులు,రేగు సిద్ధులు,ఉప్పల రమేష్, తదితరులను ఫ్రెండ్స్ యూత్ సభ్యులు చేనేత శాలువాలతో సత్కరించారు.

## పత్తి పంట కొనుగోలుకు చర్యలు

**నడిగూడెం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు.ఈ మేరకు కొనుగోలు కేంద్రాలను నిర్ణయించి పత్తి పంట కొనుగోలు చేసుకునేలా చర్యలు చేపట్టారు.రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రానికి లేఖ కూడా రాశారు. నేటి నుంచి పత్తి పంట కొనుగోలు చేయాలని కోరారు.సూర్యాపేట జిల్లాలో 83,923 ఎకరాల లో పత్తి పంటసాగు చేశారు.నల్గొండ జిల్లాలో 5,68,010 ఎకరాల లో సాగు చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,13,190 ఎకరాలలో పత్తి పంట సాగు చేశారు. పత్తికి పలు రకాల తెగుళ్లు సోకినప్పటికీ రైతులు పలు రకాల మందులను పిచికారి చేసి అదుపులోకి తెచ్చారు. వాతావరణంలో మార్పుతో పత్తి పంటకు ఇబ్బంది కలిగినప్పటికీ రైతులు అధిగమించారు. ప్రభుత్వము పత్తి పంటకు మద్దతు ధరను కూడా ప్రకటించింది. ఈ నేపధ్యంలో ఇక కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తిని కొనుగోలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.




## కళ్యాణ మండప నిర్మాణానికి రూ.10,116 విరాళం

**నడిగూడెం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



స్థానిక శ్రీ కోదండరామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్వహిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. చెన్నకేశవపురం గ్రామానికి చెందిన మిర్యాల వెంకటయ్య, విజయలక్ష్మి దంపతులు మంగళవారం రూ.10,116విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు భవిరిశెట్టి వెంకటరత్నం, కొండ వెంకట సత్యనారాయణ,వందనపు సూర్యప్రకాశరావు,చెన్నూరి వెంకటేశ్వర్లు, గజ్జి అప్పారావు,దివ్వెల శ్రీనివాసరావు,వందనపు మోహన్‌రావు, దయాకర్, భోనగిరి ఉపేందర్,వందనపు చంద్రమోహన్ తదితరులు అభినందించారు. దాతలు ముందుకు వచ్చి కళ్యాణమండప నిర్మాణానికి సహకరించాలని కోరారు.

## సద్దుల బతుకమ్మ సంబరాలు

**మునగాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పలు రకాల పూలతో బతుకమ్మలు ఏర్పాటు చేసి బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందోత్సవాల మధ్య వేడుకలు నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలబెట్టుకునే విధంగా మహిళలు నిర్వహించే బతుకమ్మ వేడుకలకు అత్యధిక సంఖ్యలో హాజరై పాలు పంచుకున్నారు. కోలాట పాటలతో మహిళలు చేసిన సందడులు పలువురు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం సమీపంలోని చెరువులో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం వేడుకలు చేశారు. ఎంగిలి పూవు బతుకమ్మ తో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగిసినట్లు తెలిపారు . ఈ బతుకమ్మ వేడుకలు మునగాల, నారాయణగూడెం నేలమర్రి, కలకోవ, ఆకు పాముల, గణపవరం, తిమ్మారెడ్డి గూడెం ,కొక్కిరేణి తాడువాయి ,వెంకట్రాంపురం నరసింహుల గూడెం తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ,నిర్వాహకులు పాల్గొన్నారు.

## అమల్లోకి ఎన్నికల ప్రవర్తన నియమావళి

**నడిగూడెం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
స్థానిక సంస్థల షెడ్యూల్ ప్రకటనతో మండలంలో అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను తొలగిస్తు న్నారు. విగ్రహాలపై ముసుగులు తొడిగారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ఫుల్ స్టాప్ పడింది. మండలంలో 16 గ్రామ పంచాయతీలలో ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామ పంచాయతీలకు సంబంధించి ఎన్నికల సంఘం జారీచేసిన ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తున్నారు. పోలీసులు తనిఖీలు ప్రారంభించారు. అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదల కానున్నందున ఎన్నికల కోడ్ మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీని సద్వినియోగం చేసుకోవాలి



*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:*

అనుముల మండలంలోని నిరక్షరాస్యులు, చదువులు మధ్యలో ఆపివేసిన వారు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలో చేరి పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువును అభ్యసించవచ్చని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి ఇంటర్ సర్టిఫికెట్లు పొందుతూ చిరు ఉద్యోగులు ప్రమోషన్లు పొందవచ్చుని, ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పొందిన సర్టిఫికెట్లు రెగ్యులర్గా పొందిన సర్టిఫికెట్లతో సమానం అన్నారు. పదో తరగతిలో చేరడానికి కనీస వయసు 14 సంవత్సరాలు, ఇంటర్మీడియట్లో చేరుటకు కనీస వయస్సు 15 సంవత్సరాలను ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేయవచ్చని తెలిపారు. పదో తరగతికి 1500, ఇంటర్మీడియట్ కు 2000 రూపాయల ఫీజు ఉంటుందని ఆసక్తిగల విద్యార్థులు 7993354853 నెంబర్ ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎంపీడీవో సుజాత, ఏపిఎం లక్షీ మ్మనారాయణ, ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న, నాగిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:*

హాలియా మున్సిపాలిటీలో ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారు మంగళవారం దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా హాలియా బస్టాండ్ వద్ద ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు వద్ద అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా హాలియా స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారి వద్ద నిత్య చండీ హోమం నిర్వహించి అనంతరం కుకుడాల చంద్రమోళి జ్ఞాపకార్థం కుమారుడు కుకుడాల సాయి ప్రకాష్ సౌజన్యంతో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చవ్వాకుల రాజు, వడ్డే సతీష్ రెడ్డి, గడ్డం సోము, రావులపాటి ఎల్లయ్య, వర్కాల సుధాకర్ రెడ్డి బాలకృష్ణ, ప్రభాకర్, నవీన్, సైదులు క్రాంతి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం



*నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్ 30*

మండల కేంద్రంలోని రైతు వేదిక లో మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల జెడ్పిటిసి / ఎంపీటీసీ మరియు గ్రామపంచాయతీ 2025 ఎన్నికలపై ప్రిసైడింగ్ అధికారులకు సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి ఎంపీడీవో భువనగిరి రమేష్ మండల విద్యా శాఖ అధికారి లావురి వెంకన్న నాయక్, ఏపిఎం నరహరి, యమ్ పి. ఓ లింగయ్య, హై స్కూల్ హెడ్మాస్టర్ గౌతమ్ రిసోర్స్ పర్సన్ లు సుదర్శన్ సైదులు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నప్రసాద వితరణ...



*నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 30*

నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ మెయిన్ బజార్ లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రులను పురస్కరించుకుని మహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ పాల్గొని అమ్మవారికి పూజలు చేసి అన్నసంతర్పణ ను ప్రారంభించారు. అనంతరం శ్రీను నాయక్ మాట్లాడుతూ ఫ్రెండ్స్ యూత్ సభ్యులైనటువంటి షేక్ కాశీం సోదరులను అభినందించారు. కులమతాలకతీతంగా భారతీయ సాంప్రదాయాలను గౌరవిస్తూ గణేష్ నవరాత్రులతో పాటుగా, దేవి నవరాత్రులను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుండటం ఎంతో గర్వకారణం అని , దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు షేక్ ఖాసిం, చంద్రశేఖర్, తేజ ,శివ,నాగూర్, ప్రవీణ్, మురళి, ఫిరోజ్, దుర్గ, కార్తీక్ ,నాని, రాము, నితిన్, ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక విద్య ప్రవేశాల పెంపు కు అందరూ కృషి చేయాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*



అర్హులైన వారందరినీ తెలంగాణ సార్వత్రిక విద్య సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే సార్వ త్రిక విద్య అధ్యయన కేంద్రాలలో చేర్పించేందుకు అందరూ కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి లీల అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు, వివో ఏలు, స్వయం సహాయక సంఘాల లీడర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో మధ్యలో బడి మానివేసిన విద్యార్థులు సార్వత్రిక అధ్యయన కేంద్రంలో చేర్పించాలన్నారు. మధ్యలో బడి మానివేసిన స్వయం సహాయక లీడర్లు,సభ్యులు, అంగన్ వాడి, కార్యకర్తలు ఆయాల చదువు పూర్తికి సార్వత్రిక అధ్యయన కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. అందుకు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించి ఎక్కువ ప్రవేశాలు పొందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, ఎంఈఓ రమావత్ రవి నాయక్, ఏపిఎం కానూరి నాగేందర్, ఓపెన్ స్కూల్ సహాయ సమన్వయకర్త మాలోతు దశరథ నాయక్, వెంకన్న తదితరులున్నారు.

## కృష్ణా నదిలో విద్యార్థి గల్లంతు...

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త సెప్టెంబర్ 30*



నాగార్జునసాగర్ కువిహారయాత్ర విద్యార్థికి శాపంగా మారింది!!!దసరా సెలవులు కావడంతో నాగార్జునసాగర్ అందాలను తిలకిద్దామని!!!ఆరుగురు విద్యార్థులు నాగార్జునసాగర్ చేరుకున్నారు ఆనందంగా గడుపుదామని వచ్చిన విద్యార్థులకు ఈత శాపం గా మారింది. స్థానిక సీఐ శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం. హైదరాబాద్ కుకట్ పల్లి కి చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రాజెక్టు గేట్లు తెరవడంతో మంగళవారం నాగార్జునసాగర్ అందాలు తిలకిద్దామని స్థానిక ఆంజనేయ స్వామి పుష్కర్ ఘాటు వద్దకు చేరుకోవడం జరిగిందని ఆ పుష్కర ఘాట్ వద్ద సెల్ఫీలు దిగుతూ ఈత మోజులో నదిలోకి దిగగా !!!ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల నుంచి వరద ఉధృతి అధికంగా ఉండటంతో!!!!!చాణక్య (18) అనే విద్యార్థి నీటిలో పడి కొట్టుకుపోతుండగా!!అతడిని కాపాడే ప్రయత్నంలో మరొక విద్యార్థి నదిలోకి దిగగా అతను కూడా కొట్టుకుపోతూ ఉండటంతో మరొక విద్యార్థి ధైర్యం చేసి అతని కాపాడడం జరిగిందని గల్లంతైన విద్యార్థి కోసం ఎస్ డి ఆర్ ఎఫ్బృందం తో గాలింపు చర్యలు చే పడుతున్నట్లు సీఐ శ్రీను నాయక్ తెలిపారు ఈ విద్యార్థులు కూకట్పల్లిలో గవర్నమెంట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నట్లు ఆయన అన్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## తొమ్మిదవ రోజూ కు చేరుకున్న దేవి నవరాత్రులు



*ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ 30 :*

దేవి శరన్నవరాత్రులు పురస్కరించుకొని తొమ్మిదవ రోజూ మండల కేంద్రం లోని యువత ఆధ్వర్యంలో గ్రేట్ వే స్కూల్ అవరణంలో నిర్వహించిన అమ్మవారిని శ్రీదుర్గ దేవి అలంకరణ లో మంగళవారం దర్శనం ఇచ్చారు పురోహితులు గొట్టెముక్కుల నర్సింహా చారీ అమ్మవారిని సాక్షాత్తు అమ్మవారే దిగి వచ్చింది అనెల అద్భుతం గా అలంకరించారు అనంతరం కాంసాని భాస్కర్ రెడ్డి సుమతి దంపతులచే దుర్గ అష్టోత్తరాలు పటించి అభిషేకలు జరిపించి పూజలు అనంతరం భక్తుకులకి దుర్గ దేవి పురాణం వివరించారు. ఈ కార్యక్రమం లో గోపి కృష్ణ గోపినాధ్ రెడ్డి ప్రశాంత్ బ్రాహ్మం సందీప్ నితిన్ సంపత్ చెన్నకేశవ రెడ్డి కార్తీక్ సైదులు గణేష్ భార్గవ్ ధనుష్ మనిద్దీక్షి త్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

*పెద్దవూర, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



ఎన్నికలు చాలా పకడ్బందీగా తప్పులు లేకుండా సవ్యంగా నిర్వహించాలని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. మండల కేంద్రంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి, ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి శ్రీమతి ఉమాదేవి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తరి రాము, ఎమ్మార్వో శాంతి లాల్, ఎంపీ ఓ శిక్షణ ఇచ్చే మా స్టర్ ట్రైనర్లు ఇరుమాది పాపిరెడ్డి, మేదర్ దేవేందర్లు వివిధ డిపార్ట్మెంట్ల నుంచి పీవో గా నియామకం కాబడిన అధికారులు హాజరైయ్యా రు. ఈ శిక్షణలో భాగంగా బ్యాలెట్ బాక్స్ లని ఉపయోగించి ఏ విధంగా ఎన్నిక నిర్వహించాలి బ్యాలెట్ పేపర్ నిర్వహణ ఎలా చేయాలి ? ఎన్నికలు సందర్భంలో ఏ మెటీరియల్ ని ఎలా ఉపయోగించాలి, టెండర్ ఓటు కూడా రాకుండా ఏ విధంగా చర్యలు తీసుకోవాలి కౌంటింగ్ ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ దుర్గామాత అనుగ్రహం పొందాలి: ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



*పెద్దవూర, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*

పెద్దవూరలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కెవిబిఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు హాజరై శాసనమండలి సభ్యులు ఎంసీ కోటిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొలువు దీరిన శ్రీ దుర్గామాతను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రతి ఒక్కరు దుర్గామాత అనుగ్రహం పొందాలని ఆయన అన్నారు. ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్సీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, కేవి.బిఆర్ యువసేన నాయకులు, ఉదయ్ కిరణ్, మేకల అనిల్, డైమండ్స్ బ్రదర్స్,రమేష్, రవీందర్ రెడ్డి,జోగు రమేష్, పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళా భక్తులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి..



మునుగోడు సెప్టెంబర్ 30 (ప్రభాత వార్త) ప్రమాదంలో చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి అని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని చౌటుప్పల్ రోడ్ లోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సాగర్ల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని మండిపడ్డారు . వృత్తి పనిపై ఆధారపడి జీవిస్తున్న వృత్తిదారులుసామాజికంగా ,ఆర్థికంగా, రాజకీయంగా వెనకబాటుకు గురవడమే కాకుండా మన భవిష్యత్ తరాలకు అందాల్సిన విద్య వైద్యం లో వెనకబడి పోతున్నారని అన్నారు .వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారికి వృత్తి కూడా మన నుండి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయి తెలిపారు .గొర్రెల మేకల పెంపకం దారులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే మన వృత్తికి రక్షణ కల్పించాలి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి అని అన్నారు .ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ రెండు లక్షలతో గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. డీడీలు గట్టి పెండింగ్ లో ఉన్నటువంటి గొర్రెల పెంపకం దారులకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని కోరారు. మునుగోడు నియోజకవర్గంలో ఫ్రీజింగ్ చేసిన పెంపకం దారుల బ్యాంక్ అకౌంట్ లను వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.559, 1016 జీవోలను అమలు చేయాలి ఫారెస్ట్ భూములలో జీవాలను మేపకుండా వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు .ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించి,రాష్ట్ర ఫెడరేషన్ కు నిధులు కేటాయించి తద్వారా ప్రాథమిక సొసైటీలను అభివృద్ధి చేయాలని కోరారు. కుటుంబాలపై ఆధారపడ్డ రైతులు వ్యవసాయ కూలీలు విద్యార్థినీ విద్యార్థులు ఇతర రంగాల్లో పనిచేస్తున్నటువంటి కురుమ యాదవుల కుటుంబాల సమస్యలను కూడా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించడానికి ఈ మహాసభలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు . ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య ,గొల్ల కురుమ డోలు దెబ్బ రాష్ట్ర నాయకులు మాలిగా యాదయ్య , జిల్లా నాయకులు నెల్లికంటి రాఘవేంద్ర , ధనంజయ్ , శివర్ల సత్తయ్య , ముక్కామల యాదయ్య నెల్లికంటి నరసింహ, మర్రి రామలింగయ్య, మెట్టు నరసింహ, కంపే నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## మోడల్ స్కూల్ విద్యార్థులకు వృత్తి విద్యపై ఇంటర్న్‌షిప్

కొండమల్లేపల్లి,30సెప్టెంబర్,(ప్రభాతవార్త):



దసరా సెలవుల్లో భాగంగా వృత్తి విద్యపై ఇంటర్న్‌షిప్‌కై కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని హారిక డిజిటల్ ఫోటో స్టూడియో అండ్ గ్రాఫిక్స్ నందు నేరేడుగొమ్ము మోడల్ స్కూల్,జూనియర్ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది.ఈ కార్యక్రమం ఈ నెల 21వ తేదీనుండి 30వ తేదీవరకు పదిరోజులపాటు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వృత్తివిద్య నేర్చుకునే విద్యార్థులకు సాధారణ పాఠశాల రోజులతోపాటు సెలవు దినాలలో ప్రత్యక్ష శిక్షణ అందించడంతో నైపుణ్యం,నాణ్యత మరింత పెంపొందే అవకాశం ఉందని అన్నారు.ఒకేషనల్ ట్రైనర్ జి.భార్గవి,పాఠశాల ప్రిన్సిపాల్ కె.శిరీష మాట్లాడుతూ విద్యార్థులకు శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులు సెలవు రోజులలో శిక్షణకు కేటాయించి సద్వినియోగం చేసుకోవాలని,విద్యలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.శిరీష,ఒకేషనల్ ట్రైనర్ జి.భార్గవి,హారిక డిజిటల్ ఫోటో స్టూడియో అండ్ గ్రాఫిక్స్ ప్రొప్రైటర్ జి.సురేష్,గ్రాఫిక్స్ ట్రైనర్ జి.నవకాంత్,ఎం.జానీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి నెల 30మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ





చండూరు,30సెప్టెంబర్,(ప్రభాతవార్త): రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువచేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు అరుణ దంపతులు గత సంవత్సరం జనవరి 1వ తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో " నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ" కార్యక్రమం మంగళవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థలయందు 22వ నెల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డా.శ్రీనివాసులు అరుణ దంపతులు మాట్లాడుతూ తమ జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీతోపాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ,సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని తెలిపారు.ఏ ఆసరాలేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమన్నారు.ఈ ఫౌండేషన్ పేదల పక్షపాతిఅని,ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని,పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరెక్కడా లభించదని అన్నారు.తమ గాంధీజీ విద్యాసంస్థలద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ నరికొండ వెంకన్న,కోడి ప్రీతి,కోడి శృతి,బోడ యాదయ్య,ఋషిపాక యాదగిరి,బోడ విజయ్,గోపి,తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు మాజీమంత్రి జగదీశ్వర్‌రెడ్డికి ఆహ్వానం

గట్టుప్పల్,30సెప్టెంబర్,(ప్రభాతవార్త):



అక్టోబర్ 3న గట్టుప్పల్‌లో జరుగనున్న దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డిని ఈఎల్వీ భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ డా.అశోక్ మర్యాద పూర్వకంగా కలిసి దసరా ఉత్సవాలకు ఆహ్వానించారు.

ఆసరాలేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం

## దేశభక్తిని పెంపొందిస్తూ సమాజ నిర్మాణానికి ఆర్ఎస్ఎస్ కృషి



హాలియా,(ప్రభాతవార్త), సెప్టెంబర్ 30: దేశభక్తిని పెంపొందిస్తూ సమాజ నిర్మాణానికి ఆర్ఎస్ఎస్ విశేషంగా కృషి చేస్తుందని నల్లగొండ విభాగ ప్రచార కాసం సత్యనారాయణ, నీటిపారుదల శాఖ డి ఈ ఈ నల్లగొండ ఆంజనేయులు అన్నారు. మంగళవారం రాత్రి హాలియా లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయుధపూజ, అమ్మవారి పూజలో పాల్గొని మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ సమాజంలో మార్పు కోసం ఐదు విషయాలపై దృష్టి పెట్టి పనిచేస్తుందని కుటుంబ విలువలు, సామాజిక సామరస్యత, స్వదేశీ, పర్యావరణం, పౌర విధుల గురించి ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తుందన్నారు. అస్పృశ్యత లేని సమాజం, ప్లాస్టిక్ రహిత, విదేశీ ఉత్పత్తుల వాడకం, రాజ్యాంగ విలువల కోసం పనిచేస్తుందన్నారు. సంఘ సేవకులు యూనిఫామ్ ధరించి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నల్లగొండ విభాగ సంఘ చాలక్ గార్లపాటి వెంకటయ్య, విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యక్షులు మేడేపల్లి మోహన్ రావు, బందిలి పెద్ద సైదులు, చీదల్ల లింగయ్య, గుర్రం ప్రభాకర్ రెడ్డి, చలమల వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 2న నాన్‌వెజ్ క్రయ విక్రయాలు నిర్వహించవద్దు...

చండూరు,30సెప్టెంబర్,(ప్రభాతవార్త): అక్టోబర్ 2 మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా చండూరులో నాన్‌వెజ్ క్రయ విక్రయాలు జరుపవద్దని మున్సిపల్ కమీషనర్ ఆయా షాపుల యజమానులకు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అదేరోజు దసరా పండుగను పురస్కరించుకుని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి విక్రయాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు.

## ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

కొండమల్లేపల్లి,30సెప్టెంబర్,(ప్రభాతవార్త):



ప్రిసైడింగ్ అధికారులు స్థానిక సంస్థల ఎన్నికలశిక్షణ కార్యక్రమాన్ని అవగాహన చేసుకొని ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలని కొండమల్లేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి,జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుధీర్‌కుమార్ కోరారు.స్థానిక కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల స్థాయి ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని శిక్షణ కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు.స్థానిక ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్‌లు,బ్యాలెట్ పేపర్లు,పేపర్ సీల్‌లో కవర్లు,అడ్రస్ ట్యాగులు,ఇతర ఎన్నికల సామాగ్రిని ఎలా ఉపయోగించాలో అవగాహన కలిగి ఉండాలని కోరారు.శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల సమయంలో నిర్వర్తించే విధులు,వివిధ ఫారాలు,ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరీ,బ్యాలెట్ పేపర్,అకౌంట్,ఏజెంట్ల నియామకం,వివిధ రకాల సీల్స్,ప్రిసైడింగ్ ఆఫీసర్ బాధ్యతలు, విధులగురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ వాసికర్ల రమేష్,సిబ్బంది దాక్‌నాయక్,వినోద్‌రెడ్డి,ప్రిసైడింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే బకాయి బిల్లుల చెల్లింపుకు కృషి

### నిరంతరం మదర్ డైరీ రైతుల అభ్యున్నతి కోసమే పనిచేస్తా

### మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్



రాజాపేట, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త): చరిత్రలో నిలిచిపోయేలా మెజారిటీ అందించి డైరెక్టర్ గా గెలిపించిన మదర్ డైరీ చైర్మన్ ల ఆశయ సాధన కోసం రైతుల, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తూ త్వరలోనే బకాయి బిల్లుల చెల్లింపుకు కృషి చేస్తానని మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో పున్నమి పాల సొసైటీ లో చైర్మన్ ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంధిల భాస్కర్ గౌడ్ ను ఘనంగా సత్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.రైతులకు సంబంధించిన రెండు బిల్లులు 2.54 లక్షల రూపాయలు సొంత డబ్బులను చైర్మన్ తరిగొప్పుల చంద్రయ్య చెల్లిస్తుండగా కార్యక్రమాన్ని మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్ ప్రారంభించారు. చైర్మన్ చంద్రయ్య ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. మాజీ ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్, సెక్రటరీ బాలబ్రహ్మం, డైరెక్టర్లు భీమ బాలయ్య,ముక్క యాదగిరి, కాలూరి శ్రీను,గుర్రాల రాములు, బచ్చలి కవిత,తదితరులు పాల్గొన్నారు. అనంతరం బొందుగుల పాల సొసైటీ చైర్మన్ పయ్యావుల ఎల్లయ్య డైరెక్టర్లు రైతులు కూడా సత్కరించి అభినందించారు.దుర్గామాత అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేయగా నిర్వాహకులు సత్కరించారు.మాజీ ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరిగౌడ్,బొందుగుల ఎం.పి.సి. చైర్మన్ బాలకిషన్, సిబ్బంది లుసంధిల భాస్కర్‌గౌడ్ ను శాలువాలతో సత్కరించి అభినందించారు.




## వైభవంగా దుర్గ నవగ్రహ హోమము


**చిట్యాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



స్థానిక కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా తొమ్మిదవ రోజు మంగళవారం శ్రీ దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో దుర్గా నవగ్రహ హోమము జరిపారు. తేరటుపల్లి హనుమంతు, ఏళ్ల బయన్న, నీల వెంకటేశ్వర్లు, వరకాంతం నరసింహారెడ్డి దంపతులు హోమం లో పాల్గొన్నారు. దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, ఆలయ కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నర్సింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, సహా అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్, రేగొండ వేణుమాధవ్, తడక కృష్ణ, రుద్రారపు జ్యోతి, కుమ్మరి దేవి, భక్తులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.నేడు రథోత్సవము : దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రథోత్సవం ను వైభవంగా నిర్వహించ నున్నట్లు చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై రథోత్సవాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అఖిల పక్ష నాయకులు, వివిధ హోదాల్లో గల రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి రథోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీదుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :**





దసరా పండుగను పురస్కరించుకుని దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదోరోజు మంగళవారం కనకదుర్గమ్మ తల్లి శ్రీదుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామంలో శ్రీరుద్రభైరవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో ప్రతిష్టించిన కనకదుర్గమ్మ తల్లి ప్రతిమను శ్రీదుర్గాదేవి అవతారంలో అలంకరించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన చిట్యాల మాజీ ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహిళలు అమ్మవారికి కుంకుమార్చన చేసి, దుర్గాదేవి అనుగ్రహం కోసం ప్రార్ధనలు చేశారు. మహిళా భక్తులకు కుంకుమార్చన విశేషాన్ని అర్చకుడు వివరించారు. అనంతరం భక్తులకు అమ్మవార్ల ఆశీస్సులు, తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొలను సతీష్ గౌడ్, బొడిగె శ్రీనివాస్, బూరుగు భాను ప్రసాద్, కొంపెల్లి మధు, గంగాపురం మత్స్యగిరి, బొడిగె అజయ్ కుమార్, వెంగలి పవన్, ఆనగంటి ప్రశాంత్, అంతటి మణికుమార్, అంతటి శివ, అంతటి వేణుగోపాల్, నాగేంద్ర, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలో బహుమతుల అందజేత

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం రాత్రి బీసీ కాలనీలో మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి ఆడిపాడుతూ సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం బతుకమ్మలను సందర్శించి మహిళలను అభినందించారు. తొమ్మిది రకాల పూలతో అందంగా అలంకరించిన నీలకంఠం కావ్య ప్రథమ బహుమతి, ఎనిమిది రకాల పూలతో పేర్చిన శిలివేరు బిక్షపమ్మ ద్వితీయ బహుమతి అందజేశారు. ప్రతి సంవత్సరం ఇలాగే బహుమతులు అంద జేయడం సంప్రదాయంగా కొనసాగుతోందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, బుంగపట్ల తిమ్మయ్య, నీలకంఠం కిష్టయ్య, గుండేపూరి రాములమ్మ, నీలకంఠం కలమ్మ, తోటకూరి అండాలు, బుంగపట్ల లావణ్య, పోట్లపల్లి మమత తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతుల పంపిణీ

**కట్టంగూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త,** బతుకమ్మ పండుగ మన సంస్కృతి సౌందర్యాన్ని ప్రతిబింబించే అద్భుతమైన వేడుక అని లయన్స్ క్లబ్ ఆఫ్ కింగ్స్ కట్టంగూర్ అధ్యక్షులు చిక్కు శేఖర్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములుగౌడ్ లు పేర్కొన్నారు. మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలలో వారు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా అందంగా అలంకరించిన మహిళలకు ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం ముందు, హై స్కూల్ రోడ్డు వద్ద, కోట మైసమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మల వద్ద లయన్స్ క్లబ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో బహుమతులను మండల కేంద్రానికి చెందిన శ్రీ ఉపేందర్ క్లాత్ స్టోర్స్, శ్రీ లక్ష్మీ వస్త్రాలయం, శ్రీ వెంకటరమణ వస్త్రాలయం యజమానులు వీపురి గురుస్వామి, వీపూరి రవీందర్, సంగెం యాదగిరి, రావిరాల వెంకటేశ్వర్లు, రామన్నల సహకారంతో ఈ బహుమతులను అందజేశారు. అదేవిధంగా గుడి పాటి శివప్రసాద్ పద్మ దంపతులు కన్సోలేషన్ బహుమతుల ను అందజేశారు. ఈ పోటీలలో న్యాయ నిర్ణేతలుగా లయన్స్ క్లబ్ జిల్లా జిఈటి సభ్యులు ఎర్ర శంభులింగారెడ్డి, డిసి ఎంజెఎఫ్ దేవరశెట్టి పెద్ద శ్రీనివాసులు, కేజీబీవీ ప్రిన్సిపాల్ పోగుల ఉమాదేవి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, కమిటీసభ్యులు మంగదుడ్ల శ్రీనివాస్, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి వెంకన్న, ఐతగోని లక్ష్మీనారాయణగౌడ్, చెరుకు శ్రీనివాస్ పాల్గొన్నారు.విజేతలు వీరే.. ఈ సందర్భంగా కోట మైసమ్మ వద్ద నిర్వహించిన బతుకమ్మల వద్ద ప్రథమ బహుమతిని మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ సతీమణి సుంకరబోయిన యాదమ్మ అందుకోగా, ద్వితీయ బహుమతిని అంతటి నాగమణి, తృతీయ బహుమతిని గుండా మంగమ్మ, కన్సోలేషన్ బహుమతిని నర్సింగోజు సంధ్యా రాణి అందు కున్నారు. లక్ష్మనారాయణ స్వామి దేవస్థానం వద్ద నిర్వహించిన పోటీలలో ప్రథమ బహుమతిని మన్నెం సైదమ్మ, ద్వితీయ బహుమతిని నోముల వరలక్ష్మి, తృతీయ బహుమతి ని నోముల దీప, కన్సోలేషన్ బహు మతిని కొత్త శోభ అందుకున్నారు. అదే విధంగా హైస్కూల్ రోడ్డు వద్ద నిర్వహిం చిన బతుకమ్మల వద్ద ప్రథమ బహుమతిని పొడిచేటి మాధవి, ద్వితీయ బహుమతిని గంజి పద్మావతి, తృతీయ బహుమతిని గట్టిగొర్ల రేణుక, కన్సోలేషన్ బహుమతిని పిల్లలమర్రి వజ్రమ్మ అందుకున్నారు.



## గిన్నిస్ బుక్ లోకి తెలంగాణ బతుకమ్మ

**చిట్యాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



చిట్యాల పట్టణానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త డా ఏనుగు నరసింహా రెడ్డి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖకు సంచాల కులుగా నియమితులై బాధ్యతలు స్వీక రించారు. ఈనెల 29న తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్, తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో హైదరా బాదులో నిర్వహించిన బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో భారతదేశం మొత్తంలోనే ఎత్తయిన బతుకమ్మ కు రూపకల్పన చేయించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించి ధ్రువీకరణ పత్రం పొందడం హర్షనీయమని, సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే తెలంగాణ బతుకమ్మకు గొప్ప స్థానం కల్పించినందుకు చిట్యాల ప్రాంతం గర్వపడుతుందని డైరెక్టర్ నరసింహారెడ్డికి కవులు, రచయితలైన సృజన సాహితీ అధ్యక్ష కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్ , డా. సాగర్ల సత్తయ్య , ప్రమోద సాహితి అధ్యక్ష కార్యదర్శులు కందిమల్ల కృష్ణారెడ్డి, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి , తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్, గేయ రచయిత పగిడిపాటి నరసింహ, కవులు ఎల్లోజు బ్రహ్మాచారి, కందిమల్ల రామ్ రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ జెడ్పిటిసి....

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 30**



పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన దసరా గుడి వద్ద ఉన్న దుర్గామాతన్ని నార్కట్పల్లి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య అండాలు దంపతులు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన. అనంతరం అమ్మవారి కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన వెంట లింగాల యాదయ్య ఆయన వెంట లింగాల యాదయ్య, తోలుసూరి నరసింహ, దూదిమెట్ల స్రవంతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలో నాయకులు...

**. నార్కట్పల్లి ప్రభాకర్ సెప్టెంబర్ 30**

నవరాత్రులలో భాగంగా నార్కట్పల్లి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన మండపాలలో నార్కట్పల్లి నాయకులు పుల్లెంల ముత్తయ్య, ఒడ్డగోని నరసింహ, జాల సైదులు మంజుల, జేరిపోతుల భరత్ మరియు దుర్గామాత మాలదారులు దుర్గామాతని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి





### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త,** సెప్టెంబరు 30 : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ లపై రాజకీయ పార్టీ నాయ కులకు వివరించారు. జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలను నిర్వ హించేందుకు ప్రతిపాదించడం జరిగిందని , మొదటి విడతన నల్గొండ, దేవరకొండ డివిజన్లకు సంబం ధించి 18, రెండవ విడతన చండూరు, మిర్యాల గూడ డివిజన్లకు సంబంధించి 15 జడ్పిటిసి, ఎంపిటిసిల ఎన్నికలు నిర్వ హించేందుకు ఎన్నికల కమిషన్ కు ప్రతి పాదించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడు విడత లలో ఎ న్ని క ల ు నిర్వహించేందుకు ప్రతి పాదించగా, మొదటి విడతన నల్గొండ, చండూరు డివిజన్లకు సంబంధించి 318 గ్రామపంచాయతీ లు , రెండవ విడతన మిర్యాలగూడ డివిజన్లోని 282 గ్రామ పంచాయతీలు, మూడవ విడతన దేవరకొండ డివిజన్ పరిధిలోని 269 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పార్టీల ఏజెంట్లు పోలింగ్ స్టేషన్లోనికి ఉదయం 6 గంటలకు వెళ్లాలని తెలిపారు. సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించమని, మున్సిపాలిటీలలో ఎన్నికల కోడు అమలులో లేదని, అట్టి ఏరియాలో అభివృద్ధి పనులు అధికారులతో నిర్వహించు కోవచ్చని తెలిపారు. ఎన్నికలు జరిగే ప్రాంతాలలో కొత్తగా ఎటువంటి పథకాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, గ్రౌండింగ్ వంటివి ఉండవని తెలియపరిచారు. తాగునీరు, విద్య వైద్యం కు సంబంధించి ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రార్థనా మందిరాల లోకి ఎటువంటి పార్టీ జెండాలతో ప్రవేశం లేదని చెప్పారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంకా ఈ సమావేశం లో సోషల్ మీడియాలో ఎన్నికల ప్రచారాన్ని, అసత్య ప్రచారాన్ని ప్రసారం చేసినచో డిపిఆర్ఓ ద్వారా తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా లా అండ్ ఆర్డర్ ప్రకారం ఎన్నికలు జరిగే ప్రాంతాలలో రాజకీయ పార్టీల మీటింగులు, ర్యాలీలు పర్మిషన్ లేకుండా చేయరాదని తెలిపారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని, సోషల్ మీడియాలో అసత్య వార్తలు ప్రసారం చేయరాదని సంబంధిత రాజకీయ పార్టీ నాయకులకు తెలిపారు. 48 గంటలు ముందే ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేయాలని, రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా జిల్లా పాలన యంత్రంగానికి సహకరించాలని కోరారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ నుండి గుమ్మల మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, సిపిఐఎం తరఫున నర్సి రెడ్డి ,బిజెపి నుండి లింగస్వామి, బిఎస్పీ నుండి యాదగిరి, ఆమ్ఆద్మీ పార్టీ నుండి అహ్మద్, అద్దంకి రవి, బీఎస్పీ నుండి భీం ప్రసాద్, తదితరులు హాజరయ్యారు .

# తప్పులు దొరలకుండా ఎన్నికలు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు 30 :




ఎలాంటి తప్పులు దొర్లకుండా జడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న ప్రతీక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రెసిడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణ విషయమై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పిఒ హాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండదని, అలాగే ఎన్నికల కమిషన్ అనుమతించిన వారిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలన్ని ఉండాలని, ప్రత్యేకించి ఓటింగ్ కంపార్ట్మెంట్ పూర్తిగా లైటింగ్ ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ఎన్నికలకు సంబంధించిన స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ సామాగ్రి పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేకించి చెక్ లిస్టులను ఏర్పాటు చేసుకొని చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్ ను సరి పోల్చుకోవాలని చెప్పారు. పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి పోలింగ్ పూర్తయ్యే వరకు జాగ్రత్తగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన ఉద్యోగులందరు తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని, లేనట్లయితే ఎన్నికల నియమ, నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల శిక్షణ అధికారి, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రూప్ 2 లో మెరిసిన విద్య కుసుమం

### ఒకే పర్యాయంలో రెండు ఉద్యోగాలు..



**కట్టంగూర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త** ఒకే పర్యాయంలో రెండు ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించాడు ఓ గ్రామీణ ప్రాంతానికి చెందిన రావుల జనార్దన్ రెడ్డి. వివరాల్లోకెళ్తే మండలంలోని నారగూడెం గ్రామానికి చెందిన రావుల మల్లారెడ్డి సత్తెమ్మ దంపతుల కుమారుడన్న రావుల జనార్దన్ రెడ్డి ఒకే పర్యాయంలో గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలలో మంచి ర్యాంకును సాధించి మున్సిపల్ కమిషనర్ అయ్యాడు. జనార్దన్ రెడ్డి ప్రాథమిక విద్యాభ్యాసం మండలంలోని ఈదులూరులోని నవ భారతి విద్యా మందిర్ పాఠశాలలో పదవ తరగతి వరకు, ఇంటర్మీడియట్ గౌతమి జూనియర్ కళాశాలలో, ఇంజనీరింగ్ ను టీకేఆర్ కళాశాలలో ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడ్డ కుటుంబమైన జనార్దన్ రెడ్డి కుటుంబానికి వ్యవసాయ పనుల్లో చేదోడు, వాదోడుగా ఉంటూ విద్యను అభ్యసించాడు. కాగా జనార్దన్ రెడ్డి కట్టంగూరు మండలంలోని నల్లకుంట బోలు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఎంపికై 2019 నుంచి ఐదు సంవత్సరాలు పాటు పనిచేశాడు. 2025 జనవరిలో గ్రూప్ ఫోర్త్ లో సెలెక్ట్ నల్లగొండలో కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్లో జూనియర్ ఇన్స్పెక్టర్ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. నిన్న విడుదల చేసిన గ్రూప్ 2,3 ఫలితాల్లో జనార్దన్ రెడ్డి గ్రూప్ 2 లో రాష్ట్రస్థాయిలో 78వ ర్యాంకు సాధించి మున్సిపల్ కమిషనర్ గా ఎంపికయ్యారు. అదేవిధంగా గ్రూప్ 3 లో 108వ ర్యాంకును సాధించాడు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం, భార్య, కుటుంబ సభ్యుల సహకారంతోనే తాను కష్టపడి చదివి ఈ ర్యాంకులు సాధించినట్టు వెల్లడించారు. జనార్దన్ రెడ్డికి ఒక సోదరుడితోపాటు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. జనార్దన్ రెడ్డి భార్య సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తుంది. భార్య, ఒక బాబు ఉన్నారు. మా గ్రామానికే గర్వకారణం..మా నారగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి రావుల జనార్దన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి, గ్రూప్ 2, 3,4 ఇలా అన్నిట్లోనూ విజయం సాధించి మా గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చాడని నారగూడెం గ్రామానికి చెందిన ఆకుల సోమేశ్వర్ సంతోషం వ్యక్తం చేశారు. జనార్దన్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థినీ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రూప్ టు లో 78వ ర్యాంకును సాధించి మున్సిపల్ కమిషనర్ గా ఎంపికైన జనార్దన్ రెడ్డిని పలువురు అభినందించారు.




# జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ, వాహన పూజలు





**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 30 :** విజయ దశమి పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయదశమి అందరికీ అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకాంక్షించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో జిల్లా ఎస్పీ ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంటీ విభాగం వద్ద వాహనాల పూజ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఎస్బి సిఐ రాము, సీఐలు రాఘవరావు, మహా లక్ష్మయ్య, ఆర్ఐలు సంతోష్, సూరప్ప నాయుడు, శ్రీను, హరిబాబు, ఆర్ఎస్ఐలు కల్యాణ్ రాజ్, రాజీవ్, అఖిల్, సాయి రామ్, సంతోష్, శ్రావణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఫుట్బాల్ ప్లేయర్ రాచూరి వెంకట సాయి కి సన్మానం

### ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు వెల్లడి



**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** హైదరాబాదులో తెలంగాణ ఫుట్బాల్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి జి.పి.ఫల్గుణ ఆధ్వర్యంలో కేంద్ర గనుల శాఖ మంత్రివర్యులు బి.కిషన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా నుండి ఇటీవల యూరప్ ఖండంలోని ఆస్ట్రియా దేశంలో ఫుట్బాల్ స్పెషల్ ఎక్స్పోజర్ క్యాంపుకు సెలెక్ట్ కాబడి గౌరవనీయులు దేశ ప్రధాని నరేంద్రమోడీ ద్వారా ప్రత్యేక ప్రశంసలు పొందిన నల్గొండ చత్రపతి శివాజీ ఫుట్బాల్ క్లబ్ కు చెందిన రాచూరి వెంకటసాయిని కిషన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందిస్తూ, రాష్ట్రంలో ఫుట్బాల్ క్రీడాకారులకు సంపూర్ణ చేయూతనిస్తానని తెలియజేశారు. అనంతరం రాష్ట్రంలో ఫుట్బాల్ వ్యవస్థ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ ఫుట్బాల్ క్రీడాకారులను దేశ, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తయారు చేస్తున్న తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిజి. పి.ఫల్గుణ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రామకృష్ణ, అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పగిళ్ల రమేష్, రాచూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడే అభ్యర్థులను గెలిపించండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా




**భువనగిరి రూరల్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** ప్రజల ప్రక్షాన నిలబడి నిరంతరం ఉద్యమిస్తూ గ్రామాల సమగ్రాభివృద్ధికి పాటుపడుతున్న సిపిఎం అభ్యర్థులను సర్పంచులుగా, ఎంపిటిసిలుగా, జడ్పిటిసిగా గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళ వారం స్థానిక సుందరయ్య భవన్, సిపిఎం మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మండలలా సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. మండలంలో బస్వాపురం ప్రాజెక్టు పూర్తిచేసి అన్ని గ్రామాలకు కాలువల ద్వారా నీళ్లు అందించాలని, నిర్వాసితులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని, ట్రిబుల్ ఆర్ నిర్వాసితులను ఆదుకోవాలని, గ్రామాలలో లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని, వివిధ గ్రామాల్లో కాలువలపై హైలేవల్ బ్రిడ్జిలను నిర్మాణం చేయాలని నిరంతరం పోరాడుతూ.. గ్రామాలలో ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ ఇవ్వాలని గ్రామ గ్రామాన పోరుబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చామని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడి పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మండల పరిధిలోని ఎంపిటిసిలుగా, జెడ్పిటిసిగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్రంగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య , పాండాల మైసయ్య, అబ్దులపురం వెంకటేష్, మోటే ఎల్లయ్య, కొండపురం యాదగిరి, కల్లెం లక్ష్మీ ్మ నరసయ్య, మధ్యపురం బాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

### ఉరుకులు ,పరుగులు తీసిన కలెక్టరేట్ సిబ్బంది








**భువనగిరి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఊహించని పరిణామాలు చోటు చేసుకున్నాయి. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు ఆకస్మికంగా పలు శాఖల కార్యాలయాలను పరిశీలించడంతో సిబ్బంది ఉరుకులు పరుగులు తీశారు. అకస్మిక తనిఖీలలో భాగంగా ఆయన జిల్లా విద్యాశాఖ కార్యాలయం, ఐసిడిఎస్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయాలను తనిఖీ చేశారు. మొదట ఆయన నేరుగా హాజరు రిజిస్టర్లు పరిశీలించి సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. సెలవు దరఖాస్తు లేకుండానే విధులకు రాకుండా ఎగనామా పెట్టిన వారు ఎవరో వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడానికి ఉండాలని, నిరక్ష్యంగా మొక్కుబడిగా విధులకు హాజరు అయితే సిబ్బందిపై తప్పనిసరిగా శాఖాపరమైన చర్యలు తీసుకుంటా. మన్నారు. ప్రజా సేవలను మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్కరు న మయానికి కార్యాలయాలకురావాలని, ఇది కేవలం తనిఖీ మాత్రమే కాదని, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే బాధ్యతను గుర్తు చేసే చర్యనని హెచ్చరించారు. ఆయన ఆకస్మిక తనిఖీలతో కలెక్టరేట్ ప్రాంగణంలో కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొంది. సిబ్బంది హడావుడిగా ఫైళ్లను సర్దు కోవడం, కొందరు తమ గైర్హాజరు కారణాలను వివరించడం కనిపించింది. ఇలాంటి తనిఖీలను తరచూ చేస్తుండాలని, ప్రతి రోజు ఇలాగే ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తే, అధికారులు, సిబ్బంది మరింత క్రమశిక్షణతో పనిచేస్తారని, అప్పుడు మాత్రమే ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కారం అవుతాయని పలువురు వ్యాఖ్యానించారు.

# గంగమ్మల కోసం బతుకమ్మల ఎదురుచూపు



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):** తెలంగాణ ప్రజల ఆత్మీయ పండుగ బతుకమ్మ ఈ సారి దోతిగూడెం గ్రామంలో వింత దృశ్యాన్ని చూపింది. ప్రతి ఏడాది పూలతో అల్లిన బతుకమ్మలను చెరువులలో, కుంటల్లో ఉత్సాహంగా నిమజ్జనం చేసే మహిళలు ఈసారి ఎదురుచూసింది గంగమ్మ కోసం. కానీ కాలుష్యం కోరల్లో చిక్కుకున్న గ్రామ చెరువులు ఎండిపోయి, నీటికి బదులుగా బురద, వ్యర్థాలు మాత్రమే మిగిలి ఉండటంతో ఆచారాన్ని సక్రమంగా నిర్వహించలేకపోయారు. కంపెనీల నుండి వెలువడుతున్న రసాయన కాలుష్యం వల్ల చెరువులు, వాగులు చనిపోయాయి. పండుగ రోజున సైతం పూల పండుగను నీటిలో నిమజ్జనం చేయలేకపోవడం మాకు బాధ కలిగించింది. గంగమ్మను నిమజ్జనం చేయలేక చెరువు మెట్లపై బతుకమ్మలను వదిలేసి వెళ్లిపోవాల్సి వచ్చిందన్నారు. స్థానిక మహిళలు మరింతగా ఆవేదన వ్యక్తం చేస్తూప్రతి ఏడాది బతుకమ్మ పండుగలో పల్లె అందం రెట్టింపవుతుందని, పిల్లలతో, కుటుంబ సభ్యులతో కలిసి చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేయడం మా ఆనందమ ని, కానీ ఇప్పుడు చెరువులు మురికితో నిండిపోయి, నీరు లేకపోవడంతో ఆ ఉత్సాహం కోల్పోయామని వాపోయారు. కాలుష్యం నియంత్రించకపోతే గ్రామ జీవనాధారం పూర్తిగా దెబ్బతింటుంది. పండుగలు ఆచారాలు కోల్పోతాయి. చెరువులను శుభ్రం చేసి, వర్షపు నీటిని నిల్వ చేసుకునేలా పునరుద్ధరించాలని కోరారు. సాంప్రదాయాలు, ఆచారాలు, భక్తి కలసి నిండి ఉండే బతుకమ్మ పండుగ ఈసారి కాలుష్యం బారిన పడిన గ్రామ జీవన సమస్యలను బహిర్గతం చేసింది. గంగమ్మ కోసం ఎదురుచూపులు కొనసాగుతున్నాయి.

# అట్టహాసంగా ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు




**భువనగిరి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఆదివారం భువనగిరిలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా నగరంలోని ఐదు వేర్వేరు ప్రదేశాలలో ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు రూట్ మార్చ్ నిర్వహించారు. క్రమశిక్షణతో అడుగులు కలిపిన స్వయంసేవకుల ప్రదర్శన స్థానికులను ఆకట్టుకుంది. తదుపరి జరిగిన సభల్లో ఆర్ఎస్ఎస్ తక్షణమాధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి సిరిగే శివకుమార్, రాష్ట్ర సేవా ప్రముఖ్ గాజుల శివశంకర్, విభాగ్ కార్యవాహ మంత్రి ప్రగడ శ్రీధర్, విభాగ్ వ్యవస్థా ప్రముక్ కమఠం రమేష్, జిల్లా సహకార్యవాహ కటకం లక్ష్మణ్ మాట్లాడారు. 1925లో విజయదశమి రోజున మహారాష్ట్రలోని నాగపూర్‌లో డాక్టర్ కేశవరావు బలీరాం హెగ్డే ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ నేడు ప్రపంచవ్యాప్తమైందని, నిత్య శాఖల్లో శారీరక, మానసిక పట్టుత్వంతో పాటు దేశహిత కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సమాజంలో దేశభక్తి భావన, సేవా తత్వాన్ని పెంపొందించడానికి స్వయంసేవకులు నిరంతరం కృషి చేస్తున్నారు. శతాబ్ది ఉత్స వాలు ఏడాది పాటు కొనసాగుతాయని,. ఈ సందర్భంగా పలు సేవా, జాతీయభావోద్వేగ కార్యక్రమాలు చేపడతామని వివరించారు. స్వయంసేవకుల రూట్ మార్చ్ శ్రద్ధాకర్షణగా సాగగా, ప్రజలు ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ బాదం ప్రకాష్, పట్టణ కార్యవాహ ఎమికె శ్రీధర్, ఇతర నాయకులు, అనేకమంది స్వయంసేవకులు పాల్గొన్నారు.




# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు ఎంపిక అయిన క్రాంతి

**భువనగిరి రూరల్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**



భువనగిరి పట్టణం లోని గణేష్ క్రికెట్ అకాడమీ నుండి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రాబబుల్స్ కు యాదాద్రి భువనగిరి జిల్లా కు చెందిన పల్లె పాటి క్రాంతి ఎంపికైన సందర్భంగా మంగళవారం బికేటి ప్రజ పతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో క్రాంతి కి 20 వేలు, క్రికెట్ కిట్ ను అందజేశారు. పట్టుదలతో రాణించి రానున్న రోజులలో నేషనల్ కి సెలక్ట్ కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సెక్రటరీ అమీన్ బాబా, బికేటి ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ. ఎన్ ఏ స్పోర్ట్స్ చింగిచర్ల కోర కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎ వి కిరణ్, ఎ వి కేతన్. ఆర్ సతీష్ కోచ్ తదితరులు పాల్గున్నారు.

# ఎస్బిఐ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

**గుండాల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**



మండలంలోని నూనెగూడెం గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎస్బిఐ మేనేజర్ సుద్దాల స్వానీత ఆదేశాల మేరకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ నేతృత్వంలో గ్రామస్తుల సహకారంతో గ్రామపంచాయతీ కార్యాలయం పరిసరాల్లో పరిశుభ్రతా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ ప్రభాకర్ మాట్లాడుతూ భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రజలకు మరింత చేరువ కావడమే మా లక్ష్యమ ని, అందులో భాగంగానే మండలంలోని పలు గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామ న్నారు. బ్యాంకు సేవలతో పాటు సామాజిక బాధ్యతగా స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించడం మా కు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, బ్యాంకు సిబ్బంది నవీన్, గంగాధర్, రాజమల్లు, గిరిబాబు, గ్రామస్తులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలు బ్యాంకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# గాంధీ జయంతి రోజున చికెన్, మటన్ అమ్మకం నిషేధం మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్30, ప్రభాతవార్త:** పురపాలక కేంద్రంలో 02.10.2025 గురువారం రోజున మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చికెన్, మటన్ వ్యాపారస్తులు దుకాణంలోను బంద్ చేసి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి కోరడం జరిగింది.

# పంచాయతీ కార్యదర్శి టు ఎంపీ ఓ.

మిర్యాలగూడ. సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

అంకుటిత దీక్ష, క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో మొక్కవోని ధైర్యంతో ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవడంలో నేటి యువత ప్రత్యేక దృక్పథాన్ని అలవర్చుకుంటున్నారు. అందులో భాగంగానే చిన్ననాడే తండ్రి చనిపోయినప్పటికీ తల్లి కృష్ణవేణి, మేనత్త ఎలిజిబెత్ సహకారంతో ఉన్నత చదువులు చదివి నిర్దేశిత లక్ష్యాన్ని నిర్ణయించుకొని అది చేరుకునేందుకు చేసిన ప్రయత్నంలో పంచాయతీ కార్యదర్శి గా ఎంపికైన వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన పెద పంగ ప్రశాంత్ తనదైన శైలిలో చురుకుదనం గా వ్యవహరించి గ్రూప్ 3, గ్రూప్ 2 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అందరికీ ఆదర్శప్రాయుడయ్యారు. చిన్ననాటి నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగించిన ఆయన భవిష్యత్ కార్యాచరణకు నిర్దేశిత లక్ష్యాన్ని ఎంచుకొని గ్రూప్ 1 కొలువు సాధించడమే లక్ష్యంగా సాధన చేసినప్పటికీ త్రుటిలో ఆ ఫలితం చేజార్చుకున్నప్పటికీ గ్రూప్ 2 లో మండల పంచాయతీ అధికారిగా ఎంపికయ్యారు. గ్రూప్ 1 సాధించడమే లక్ష్య సాధనకు కృషి చేస్తానన్నారు. ఆయన ఎంపిక పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు. అదేవిధంగా మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన ఇరుగంటి





నాగరాజు గ్రూప్ 2 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల పంచాయతీ అధికారిగా ఎంపికైనట్లు గ్రామస్తులు తెలిపారు. తండ్రి ఐస్ క్రీమ్ అమ్ముతూ పూల వ్యాపారం చేస్తూ తల్లి వ్యవసాయ కూలిగా కుటుంబాన్ని పోషిస్తున్నప్పటికీ కుటుంబ ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకొని ఉన్న చదువులు చదివిన నాగరాజు ప్రత్యేకమైన ప్రణాళికతో గ్రూప్స్ పరీక్షలకు సన్నద్ధమై 838 ర్యాంకుతో గ్రూప్ 2 ఫలితాల్లో సత్తా చాటినట్లు తెలిపారు. ఆయన గ్రూప్ 2 కు ఎంపిక రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# రిజర్వేషన్ కూర్పులో అధికారుల అలసత్వం

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీడయ్య యాదవ్



మిర్యాలగూడ. సెప్టెంబర్ 30 ప్రభాతవార్త దామరచర్ల మండల పరిధిలో బీసీ రిజర్వేషన్ల గుర్తింపులో అధికారులు నిర్లక్ష్యం వహించారని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు ప్రకటించిన 42శాతం రిజర్వేషన్స్ దామరచర్ల మండలంలో అమలు చేయడంలో ఎంపీడీవో విఫలం అయ్యాడన్నారు. మండలంలో 35 గ్రామ పంచాయతీల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకారం 13 నుంచి 14 గ్రామ పంచాయతీలు కేటాయించాల్సి ఉండగా 11 మాత్రమే రిజర్వేషన్లు చేసినట్లు పేర్కొన్నారు. గుర్తించబడిన 11 జీపీల్లో బండావత్ తండా, మాన్ తండ, క్షేత్రం తండా, గొనియ తండా, తూర్పు తండా, బాలాజీ నగర్ తండా, నూనావత్ తండాలలో బిసి ఓటర్లు ఒక్కరు లేరని తద్వారా బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. బీసీ జనాభా అధికంగా ఉన్న వీర్లపాలెం, తాళ్ల వీరప్ప గూడెం, వాడపల్లి గ్రామపంచాయతీలు రొటేషన్ ప్రకారం చూసినా గత 20 ఏండ్లుగా బీసీ రిజర్వేషన్ అమలు కాలేదన్నారు. బీసీ జనాభా ఉన్న గ్రామాలు వదిలి, తండాలలో బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించిన అధికారులపై సీఎం, చీఫ్ సెక్రటరీ, ఎన్నికల కమిషన్ లకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు ఎర్రమాద కుమార్, పిల్లి రమేష్, జానపాటి సతీష్, బైరం శ్రీను అలియాస్ ముత్తు, శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికం"లో పార్టీ అభ్యర్థుల విజయానికి సమిష్టిగా కృషి చేయాలి

### మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు.

మిర్యాలగూడ. సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా క్షేత్రంలో ఉండి ప్రజల సమస్యల కొరకు నిత్యం పోరాటంతో పాటు పార్టీ పటిష్టతకు కృషి చేసే అభ్యర్థులను ఎంపిక చేసుకొని వారి విజయానికి పార్టీ క్యాడర్ సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో దామచర్ల మండలం ముఖ్య కార్యకర్తలు నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులందరినీ గెలిపించి బారాస సత్తా చాటాలని తద్వారా పాలక పక్షం కాంగ్రెస్ కనువిప్పు కలిగేలా చూడాలన్నారు. పార్టీ కాడర్ ల్లో చిన్న చిన్న సమస్యలుంటే పార్టీ మెజార్టీ సభ్యుల అభిప్రాయం మేరకు నిర యించిన పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. ఎన్నికలను ఆషామాషీగా తీసుకోకుండా అహర్నిశలు శ్రమించి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసి తమ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టేందుకు




అధికార పార్టీ నాయకులు తీవ్ర ఇబ్బందులు పెట్టే పరిస్థితి ఉందని దానిని అధిగమించి మనోధైర్యంతో మనమంతా ముందుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాన్ని కైవసం చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రజలు మళ్ళీ కేసీఆర్ నాయకత్వాన్నే కోరు కుంటున్నారని ఆది ప్రజలకు తెలియ జేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ల అమలులో వైఫల్యం చెందిన కాంగ్రెస్ ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా వచ్చిందని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించే ధైర్యం ప్రభుత్వానికి లేక కోర్టు ఆదేశాలతో ఎన్నికల నిర్వహణకు ముందుకు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి, బైరం సంపత్, హాథిరాం నాయక్, ఎండి యూసుఫ్, వీర కోటిరెడ్డి మేఘ్య నాయక్, సైదులు రెడ్డి, సోము సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, బాల సత్యనారాయణ, కొండారపు బ్రదర్స్, రాయి కింది సైదులు, వీరబాబు, రాంసింగ్, రవీందర్ నాయక్ తదితరులున్నారు.

# ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### సహాయ ఎన్నికల అధికారి శేషగిరి శర్మ

మిర్యాలగూడ. సెప్టెంబర్ 30 ప్రభాతవార్త స్థానిక సంస్థల ఎన్నికల విధులపై ఎన్నికల సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని సహాయ ఎన్నికల అధికారి, మిర్యాలగూడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణం లోని ఎస్వి గార్డెన్లో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అక్టోబర్ 9 నుంచి రెండు విడతలుగా ఎంపిటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పించేందుకు ముందస్తుగా కల్పిస్తున్న శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా మాస్టర్ ట్రైనీలు గుడిపాటి కోటయ్య, సైదిరెడ్డి లు



సిబ్బందికి బ్యాలెట్ బాక్స్ లను ప్రదర్శిస్తూ ఓటింగ్ విధానం, సీల్ చేసే పద్ధతిని చూపించారు. ఫారం 25, బాలట్ పేపర్ అకౌంట్, పీఓ డైరీ, పీఓ డిక్లరేషన్ల పూరింపు పై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ తహసీల్దార్ సురేష్, మిర్యాలగూడ అర్బన్ సి డి పి ఓ ఆర్ మమత,డీ ఎల్ పీ వో రాఘవరావు, మున్సిపల్ డీ ఈ వెంకన్న, ఎంఈఓ బాలు నాయక్ ఎం పీ డీ వో కార్యాలయం సూపరిండెంట్ కరుణాకర్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త



# పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ.

### 47 వ వార్డు ఇంచార్జ్ అబ్దుల్ అలీమ్

మిర్యాలగూడ. సెప్టెంబర్ 30 ప్రభాతవార్త దసరా పండుగ పురస్కరించుకొని పట్టణంలోని 47వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం ఏ అబ్దుల్ అలీమ్ మంగళవారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అలీం మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల పాత్ర గొప్పదని అన్నారు. ఇస్లాం పూర వార్డు ప్రజలకు ముందస్తు దసరా దీపావళి శుభాకాంక్షలు తెలిపి ప్రజలంతా స్నేహపూర్వక వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని కోరారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి: డాక్టర్ రమాదేవి యాదవ్

మిర్యాలగూడ. సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రతీకలైన బతుకమ్మ వేడుకలతో పాటు ఇతర సంప్ర దాయాలను కాపాడు కోవాలని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు, యాదవ విద్యావంతుల వేదికరాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బట్టు రమాదేవి వెంకట్ యాదవ్ అన్నారు. బతుకమ్మ వేడుకలలో భాగంగా పట్టణంలోని ఈదులగూడెం శివాలయ ప్రాంగణంలో స్థానిక మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు అద్భుత కళాకృతులతో సందేశాత్మకంగా ప్రత్యేకంగా రూపొందించిన బతుకమ్మలు పలువురిని ఆకట్టుకున్నాయి. బతుకమ్మ వేడుకలో ఆమె అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి దారం మల్లేష్ యాదవ్ లు పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ పండుగలు నిర్వహించుకోవడం అభినంద నీయమన్నారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలందరికీ ఆమె ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బారాస నాయకులు బొడ్డు పద్మ, దారం పద్మ, చిమట శ్రీనివాస్ యాదవ్,మల్లయ్య, శివ, శేఖర్, శంకర్, శ్రీకాంత్, విజయ్, లింగరాజు, వెంకటేష్ తదితరులున్నారు.



# వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డిని శిక్షించాలి

మిర్యాలగూడ. సెప్టెంబర్ 30 ప్రభాత వార్త గిరిజన యువకుడిని చిత్ర హింసలకు గురి చేసిన వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. తిరుపతయ్య డిమాండ్ చేశారు. మానవ హక్కుల వేదిక నిజ నిర్ధారణ బృంద సభ్యులతో కలిసి మంగళవారం బాధితుడు సాయి సిద్దుని దామరచర్ల మండలం కొత్త పేట తండాలో కలిసి గ్రామస్తుల నుంచి వివరాలు సేకరించి మాట్లాడారు. ఆటో నడుపుతూ కుటుంబ భారం మోస్తున్న సాయి సిద్దుని కేసు విచారణ లో భాగంగా తీసుకెళ్లిన వాడపల్లి పోలీసులు స్టేషన్లో తీవ్రంగా కొట్టడాన్ని ఖండించారు. నడవలేని స్థితిలో ఉన్న సిద్దుని రిమాండ్ కి తరలించగా న్యాయ మూర్తి ఎదుట నేలపై పడిపోవడం అమానవీయ చర్యగా పేర్కొన్న ఆయన నడవలేని స్థితిలో ఉన్న సాయిసిద్దుకి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పరిహారం అందజేయాలని కోరారు. ప్రభుత్వం పోలీసుశాఖను ప్రక్షాళన చేసి చట్ట బాహ్య, అనైతిక ప్రవర్తన కలిగిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డితో పాటు అతనికి సహ కరించిన కానిస్టేబుల్లపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో నిజ నిర్ధారణ బృంద సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు టి. హరికృష్ణ, తాళ్ల రోహిత్, దిలీప్ కుమార్, వెంకటనారాయణ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దశరథ, సభ్యులు గురవయ్య, వెంకటరమణలతో పాటు దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు పి. శంకర్ పాల్గొన్నారు.



# శ్రీ విజయదుర్గాలయంలో వేదమంత్రాలతో చండీ హోమం

## శ్రీదుర్గాదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*

శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా 9వ రోజు మంగళవారం శ్రీ విజయ దుర్గ ఆలయంలో మహా చండీ హోమం, శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో అమ్మవారిని శ్రీ దుర్గా దేవిగా అలంకరించారు, శ్రీ విజయ దుర్గ ఆలయంలో ఆలయ పూజారి మోలుగు శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరించి, ఆలయ ఆవరణలోని మంటపంలో వేదమంత్రాలతో సంప్రదాయ సిద్ధంగా భక్తిశ్రద్ధలతో చండీ హోమాన్ని నిర్వహించారు, చండీ హోమం లో



కూర్చున్న భక్తులతో ఆలయ ఆవరణ మొత్తం కిక్కిరిసిపోయింది, స్థానిక శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని శ్రీ దుర్గా దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు, ఆయా కార్యక్రమాలలో ఎస్ ఐ రవీందర్ ఆలయ కమిటీ చైర్మన్ లు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, కొణతం చిన్న



వెంకటరెడ్డి నాగండ్ల శ్రీధర్ కే సూరిబాబు కట్ట గణేష్ రెడ్డి కొణతం కృష్ణారెడ్డి కొణతం రామిరెడ్డి భువనగిరి అంజయ్య , పోలా విశ్వనాథం, తాళ్ల సురేష్ రెడ్డి, పొనుగోటి జంగారావు, రాచ కొండ విజయ్, నోముల మల్లేశం,యడవల్లి వెంకటరెడ్డి, చల్ల ప్రభాకర్ రెడ్డి, కిషోర్, ఆరె కృష్ణారెడ్డి, కుంకు శ్రీనివాసరావు, కట్ట వెంకటరెడ్డి, కూరపాటి గురవయ్య, మహేష్ పాల్గొన్నారు

# వైభవంగా చండీయాగ మహోత్సవం

*మేళ్ళచెర్వు సెప్టెంబర్ 30 ప్రభాత వా*

స్థానిక శ్రీ దుర్గా దేవి ఆలయంలో మంగళవారం దసరా నవరాత్రుల ఉత్సవముల 9వ రోజు కార్యక్రమాలలో భాగంగా అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకములు సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు శ్రీ చక్ర అర్చనలు మంగళహారతులు, శ్రీ చండీయాగ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాలు, పులిహోర, పరమ్మాన్నం, గారెలు, పులగం నైవేద్యములను ఆరగింపు చేశారు. అహోరాత్ర కాలరాత్రి పూజలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు భజనలు వైభవంగా జరిగాయి. శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత, శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి, శ్రీ దేవి



భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి, శ్రీ కోదండరామాలయంలో మండలంలోని అన్ని గ్రామాలలో 9వ రోజు దసరా నవరాత్రుల ఉత్సవములు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమాలలో చండీ ఉపాసకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ లలితా ఉపాసకులు యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ విద్యా ఉ



పసాకులు వీణ సాయి శ్రీనివాస వెంకటరామ శర్మ కొంకపాక శివవిష్ణు వర్ధన శర్మ శివ ధనుంజయ శర్మ, సుదర్శనం ప్రసాదా చార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసు దేవా చార్యులు, భట్టర్ శేషు స్వర్ణ యాజి వెంకట నారాయణ వామ దేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారా చార్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రుల దుర్గామాత పూజలు

## పట్టణంలో పలుచోట్ల అన్నదానం

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :*

హుజర్ నగర్ పట్టణంలో దేవీ నవరాత్రి ఉత్సవాల పలుచోట్ల దుర్గమాతా పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కనకదుర్గ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లక్ష కుంకుమార్చన పూజలు ఘనంగా జరిపారు. అలాగే పట్టణంలో దుర్గ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గ మాత విగ్రహాల వద్ద ప్రత్యేక పూజ లు, భజనలు, కోలాటాలు, సాంస్కృతిక నిర్వహించా రు. 5 వ వార్డులో దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కు, జ స్థానికులకు పెద్ద



ఎత్తున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే పట్టణంలోని 18,19 వార్డుల పరిధిలోని శ్రీనగర్ కాలనీలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో 2 వేల మంది పైగా భక్తులకు, వార్డు ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ఎస్ఐ బండి మోహన్ బాబు ప్రముఖు లను శాలువాలతో సత్క రించి ప్రసాదాలు అందించా రు. ఈ కార్యక్రమంలో పట్ట ణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాములు శివారెడ్డి, మాజీ కౌన్సిలర్లు అట్లూరి మంజుల హరిబాబు, దొంతగాని పద్మ శ్రీనివాస్ గౌడ్, మధిర ప్రతాపరెడ్డి అర్జున్ గౌడ్, ఎండి అజీష్ పాషా, ఎర్రం శెట్టి పిచ్చయ్య పండ్ల హుస్సేన్ గౌడ్, సమ్మె ట సుబ్బరాజు,దాస నాగేశ్వ రావు, కోతి సంపత్ రెడ్డి, ఎరగాని శ్రీనివాస్ గౌడ్, సుధీర్, షేగ్యం, వెంకటకృష్ణ శ్రీనివాస్, పిండి ప్రోలు కోటేశ్వరరావు, మేళ్లచెరువు మేళ్లచెరువు ముక్కంటి కోళ్లపూడి యోహాన్, గంజి శివ, మల్యాద్రి, ధనాల ప్రసాద్, గొట్టం సంజీవ రావు, పిల్లి లక్ష్మారెడ్డి ఎరగాని సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

## అమెరికా లో బతుకమ్మ సంబరాలు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ అమెరికాలో నేరేడుచర్ల మహిళలు బతుకమ్మ సంబరాలనుఅంగరంగ వైభవంగా జరుపుకున్నారు, తెలుగువారు. ఉద్యోగ రీత్యా విదేశాల్లో ఉంటున్నప్పటికీ తెలంగాణ సాంప్రదాయాలను మరచిపోకుండా నేరేడుచర్ల పట్టణానికి చెందిన పలువురు మహిళలు



అమెరికా దేశంలోని ఫ్యాన్ ఫ్రాన్సిస్కో నగరంలోని సాన్ రామెన్ ప్రాంతంలో తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ వేడుకలలో నేరేడుచర్లకు చెందిన సాహితి మాదాడి, శ్రవంతి ఆలూరి, సరిత కొప్పోలు, నీహారిక అలుగుబెల్లి, నీరజ నేరేడుగొమ్మ, మనోజ్ఞ మలికిరెడ్డి, మాధవి ఎర్రం, కవిత దొంతిరెడ్డి, ప్రతిమ పుల్లు పాల్గొన్నారు.

## 2 న మాంసం విక్రయాలు చేయరాదు

*నేరేడు చర్ల సెప్టెంబర్ 30 ప్రభాతవా*

అక్టోబర్ 2 న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నేరేడుచర్ల పురపాలక సంఘం పరిధిలో మాంసం విక్రయాలు చేయకూడదని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి మంగళవారం సాయంత్రం తెలిపారు, చికెన్, మటన్ చేపల విక్రయ దారులు ఎవరు కూడా ఆయా దుకాణాల యందు జీవహింస చేయరాదని. ఈ ఆదేశములను ఉల్లంఘించిన వారి యొక్క షాపు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి పురపాలక సంఘ చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు




## దాసారంలో అన్న ప్రసాద వితరణ

*నేరేడుచర్ల సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం దాసారం గ్రామంలో దేవి నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా మంగళవారం అన్న ప్రసాద వితరణ చేశారు, ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో నవరాత్రుల ఉత్స కమిటీ సభ్యులు మసూదన్ రెడ్డి లక్ష్మణ్ శ్రీరాములు వెంకటేశ్వర్లు సైదాచారి రవి సతీష్ గోపయ్య వెంకన్న వేణు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## బీ ఎస్ పి జిల్లా ఇన్చార్జి గా నర్సింహరావు.

*హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



:బహుజన సమాజ్ పార్టీ సూర్యా పేట జిల్లా నూతన ఇంచార్జిగా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధి లోని మాధవరాయని గూ డెం కు చెందిన కొండమీది నర్సిం హరావు నియమితులయ్యారు. బహుజన సమాజ్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ అతార్ సింగ్ మాజీ ఎమ్మెల్సీ, స్టేట్ కో ఆర్డినేటర్ సురే ష్ ఆదేశాల మేరకు స్టేట్ కో ఆర్డి నేటర్లు బాలయ్య, దాగిల్ల దయా నందరావు, నిషాని రామచందర్ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ లు తనను నియమించినట్లు బీఎస్పీ జిల్లా ఇన్చార్జిగా నియ మించబడిన కొండమీది నరసిం హారావు మంగళవారం ఒక ప్రక టనలో పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా బీఎస్పీ జిల్లా ఇన్చా ర్జి కొండమీది నరసింహారావు మా ట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయ రాష్ట్ర నాయకులతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్ కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. బహు జన సమాజ్ పార్టీ మహనీయుల సిద్ధాంతాలని, ఆశయాలని ఆచ రణాత్మకంగా జిల్లాలో ముందు కు తీసుకెళ్తూ బహుజన సమా జ్ పార్టీని బలోపేతం కోసం చేస్తా నని అన్నారు. బహుజనులకు రాజ్యాధికారం వచ్చేదాకా ప్రతి గ్రామ గ్రామాన బహుజన సమా జ్ పార్టీ నిర్మాణం పెంచడంతో పాటు త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అత్యధికంగా జడ్ పి టీ సి, ఎంపీటీసీ, సర్పంచ్ లను గెలిపిం చుకోవడానికి జిల్లాలోని అందరి నాయకుల సహకారంతో కృషి చేస్తానని అయన అన్నారు.

## ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం

*హుజూర్ నగర్ రూరల్, సెప్టెంబర్ 30,ప్రభాతవా*

మ్తండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి ్మ



నరసింహా వేణుగోపాల స్వామి దేవాలయం లో మంగళవారం క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామి వారికి 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, వేముల నరసింహారావు, కోలా కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, మేరిగా కవిత, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, పుల్లారావు, సురభి సైదులు, యరగాని నాగేశ్వరావు, నాగలక్ష్మి ్మ , వేధుల రమేష్, సరస్వతి ,దుల్లూర్ భాస్కర్ రావు, అరుణ, అనసూర్యమ్మ, అరుణమ్మ, నాగమణి, లక్ష్మమ్మ,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట పైన చండీ హవనం

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శివాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం కొలువుదీరిన దుర్గా అమ్మవారి చెంతన చండీహవన కార్యక్రమాన్ని నిర్వహించారు.సుహాసిని పూజ నీరాజనం మంత్రపుష్పం తీర్థప్రసాద వినియోగం జరిగింది.శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం మంగళవారం ఆదాయం రూ,65,54, 277.00 రాగా కల్యాణకట్ట. రూ, 21,800. 00, ప్రధాన బుకింగ్. రూ,31, 728.00, సుప్రభాతం.రూ, 2,600.00,బ్రేక్ దర్శనం. రూ,1,23,000.00,శ్రీసత్యనారాయణ వ్రతాలు.రూ,20,000.00, వాహనపూజలు.రూ,5,500.00,వి.ఐ.పిదర్శనం 150/.రూ,1,20,000.00,



ప్రచారశాఖ.రూ,4,000.00,పాతగుట్ట.రూ, 5,020.00, కొండపైకి వాహనప్రవేశం.రూ,1,81,000.00,యాదఋషి నిలయం. రూ,44,464.00, సువర్ణపుష్ప అర్చన.రూ, 23,400.00, శివాలయం.రూ, 19,250.00, శాశ్వత పూజలు.రూ,10,000.00, పుష్కరిణి.రూ,350.00,ప్రసాద విక్రయం.రూ,3,67,070.00, లాకర్స్.రూ,240.00,అన్నప్రసాదం.రూ, 12, 699.00,లీజస్.రూ55,62,156.00,ఈ ఒక్కరోజు స్వామివారి ఆదాయం మొత్తం,రూ.65,54,277.00 వచ్చినట్లు ఆలయఅధికారులు తెలిపారు.

## ఆసుపత్రికి తాళం... విస్తు పోయిన కలెక్టర్

**చొల్లేరు పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీతో బయటపడ్డ వైనం**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలన**

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



అది మారుమూల గ్రామం.ఏరియా ఆసుపత్రి జిల్లా కేంద్రమైన భువనగిరిలో ఉంటుంది. గ్రామీణ ప్రజలకు వైద్యులు, సిబ్బంది అందుబాటు లో వుంటే ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందుతాయనే ఉదేశ్యంతో ప్రభుత్వం చొల్లేరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు చేసింది.వారు అందించే వైద్య సేవలను స్వయంగా పరిశీలించేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం ఆ పల్లెదవాఖాన ను ఆకస్మికంగా సందర్శించి ఆశ్చర్యపడ్డారు. సంబంధిత డాక్టర్ గానీ,సిబ్బంది గానీ లేరు.ఆసుపత్రికి తాళం వేసి ఉంది. వెంటనే జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేశారు.ఎంఎల్‌హెచ్‌పి కి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.దాదాపు ప్రతిరోజు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారనే విషయం ప్రజలందరికీ



తెలిసినా..ఆసుపత్రి సిబ్బందిలో నిర్లక్ష్యం కనిపించడం పై ప్రజల్లో ఆశ్చర్యం వ్యక్తం అవుతోంది. ఈ సందర్భంగా చోల్లేరు గ్రామంలో నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లపనులను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లాకలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం యాదగిరి గుట్ట మండలం చొల్లేరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, అవి ఏఏ దశలలో ఉన్నాయని తెలుసుకున్నారు. లబ్ధిదారులు అందరూ త్వరగా ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకొవాలన్నారు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పాతగుట్ట రోడ్డు వెడల్పుకు సిద్ధమైన అధికారులు

**40 ఫీట్ల లోపే పరిమితం చేయాలని విజ్ఞప్తి**

**జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు వినతులు**

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 30: ప్రభాతవార్త:**

పుణ్యక్షేత్ర పట్టణమైన యాదగిరిగుట్ట లోని పాతగుట్ట చౌరస్తా నుండి శ్రీ పాత శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయం వరకు రోడ్డు విస్తరణకు అధికారులు రంగం సిద్ధం చేశారు.60 ఫీట్ల రోడ్డును అధికారులు ప్రతిపాదించారు. కాగా రోడ్డు విస్తరణ 40 ఫీట్ల లోపు వరకు మాత్రమే పరిమితం చేయాలని ఆ ప్రాంతవాసులు మంగళవారం యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ లింగ స్వామిని కలిసి వినతి పత్రం సమర్పించారు. సోమవారం కూడా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కలిసి ఈ మేరకు వినతి పత్రాలు సమర్పించామని వారు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సీసీ రోడ్డు వేసేందుకు 5 మీటర్ల రోడ్డు వెడల్పుకు రంగం సిద్ధం చేయగా..ఆనాడు ఎన్నికల కోడ్ రావడంతో నిలిపి వేశారని వారు తెలిపారు. కొద్దిరోజుల క్రితం మునిసిపల్ సిబ్బంది 60



ఫీట్లకు మార్కింగ్ వేశారని, మార్కింగ్ వేసినంతవరకు ఎవరి ఇండ్లు వారే తొలగించుకోవాలని చెప్పారన్నారు. దీనితో తాము భయభ్రాంతులకు గురై స్థానిక ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసి పరిస్థితిని వివరించగా..తాను స్వయంగా రోడ్డు పరిశీలనకు వస్తానని, ఎవరికి నష్టం జరగకుండా చూస్తానని చెప్పారని వారు తెలిపారు. ఒకప్పుడు బండ్ల బాట మాత్రమే ఉండేదని వారు గుర్తు చేశారు. ఇతర ఆస్తులు అమ్ముకొని, బ్యాంకు రుణాలు తీసుకొని, తాము స్థలాలు కొనుగోలు చేసుకున్నామని, ఇల్లు కట్టుకున్నామని, తమ యందు దయతలిచి మానవతా దృక్పథంతో తాము కోరిన విధంగా రోడ్డు విస్తరణ ను పరిమితం చేయాలని ఆ ప్రాంతవాసులు మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

## సొంత డబ్బులతో పాడి రైతులకు బకెట్లు అందజేసిన చైర్మన్

**రాజాపేట, సెప్టెంబర్ 30 ,ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బొందుగుల గ్రామంలోని బొందుగుల పాల సొసైటీ పాడి రైతులకు చైర్మన్ పయ్యావుల ఎల్లయ్య సొంత డబ్బులతో స్టీల్ బకెట్లను అందజేశారు. మంగళవారం పాల సొసైటీ కేంద్రం వద్ద ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చైర్మన్ పయ్యావుల ఎల్లయ్య నిర్వహించారు. దాదాపు 100 మంది పాడి రైతులకు బకెట్లను అందజేయగా వారు కృతజ్ఞతలు చెప్పారు. తన పాల కేంద్రం నుండి మొత్తం 670 కి పైగా లీటర్ల పాలను రైతుల నుండి సేకరణ జరుగుతున్నట్లు చెప్పారు. మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మర్ల శ్రీను, ఎర్ర కిషన్, దుబ్బుల కర్ణాకర్, మర్ల లక్ష్మి, జంగిటి సుగుణ, ఇప్ప సిద్దులు, పాడి రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సంధిల భాస్కర్ గౌడ్ ను సత్కరించిన మాజీమంత్రి హరీష్ రావు

**రాజపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



మాజీమంత్రి హరీష్‌రావు మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్ ను సత్కరించి అభినందించారు. మదర్ డైరీ చరిత్రలో రికార్డు స్థాయిలో సందిల భాస్కర్ గౌడ్ అత్యధిక ఓట్లతో గెలుపొందిన విషయాన్ని హరీష్ రావు గుర్తు చేస్తూ భాస్కర్ గౌడ్ ను ప్రశంసించారు. హరీష్ రావు ను కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష, మాజీ ఎంపీపీ గొప్పగాని యాదగిరి బాలమణి గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, చింతలపూరి వెంకటర్ధామిరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ అలివేలు రంగారెడ్డి, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్ర వెంకటయ్య ఆలేరు మార్కెట్ మాజీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, కాకల ఉపేందర్, రామిండ్ల నరేందర్ పల్లె సంతోష్ గౌడ్, ఎర్ర గోకుల జశ్వంత్ , డొంకెన మహేందర్ గౌడ్ గుర్రం నరసింహులు, కొండ రాజు గౌడ్, బొంగొని ఉప్పలయ్య, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, రాగిరి కుమార్ గౌడ్, మిట్ట కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి ఆధ్వర్యంలో సన్మానం

**ఆలేరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



నరేంద్రమోడీ జన్మదినం పురస్కరించుకొని సేవాపక్షంలో భాగంగా మంగళవారం ఆలేరు పట్టణంలో సామాజిక సాహిత్య రంగాలలో కృషి చేసినటువంటి బండిరాజుల శంకర్, పోరెడ్డి రంగయ్యలను బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్,పట్టణ ప్రధాన కార్యదర్శిలు సుంకరి సృజన్ కుమార్,ఎలగల వెంకటేష్,జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ,జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డేమాన్ నరేందర్,సేవ పక్షం కన్వీనర్ అయిలి సందీప్ గౌడ్ సేవ పక్షం కో కన్వీనర్ గుర్రం నరసింహులు,జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ,సీనియర్ నాయకులు కళ్లెం రాజు గౌడ్,కటకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్రం, టెంపుల్ కోశాధికారి చందేశ్వర్ కు సత్కారం

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



ఐవిఎఫ్ ఇంటర్నేషనల్ వైశ్యఫెడరేషన్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఐవిఎఫ్ రాష్ట్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.వి కుమార్ భువనగిరి పట్టణ ఐవీఎఫ్ కార్యాలయం కి విచ్చేసిన సందర్భంగా యాదగిరిగుట్ట ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం, లోటస్ టెంపుల్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బచ్చు చందేశ్వర్ ను కార్యాలయంలో సన్మానించారు. భువనగిరి జ్యువెలరీస్ అధినేత వెంకటరమణ, రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, భువనగిరి పట్టణ ఐ వి ఎఫ్ కార్యదర్శి బిజ్జాలశ్రీనివాస్ నర్సంపేట నియోజకవర్గం నల్లవెల్లి మండల అధ్యక్షుడు తాటిపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మాత అలంకరణలో అమ్మవారి దర్శనం

**తుర్కపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో శ్రీ దుర్గాభవాని సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీదుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా భక్తులు పూజలు నిర్వహించారు.అమ్మవారికి పులిహోర ను నైవేద్యంగా సమర్పించారు.పూజా కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ రాళ్ల బండి లంకేశ్వర చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.పూజా కార్యక్రమంలో అన్నప్రసాద దాతలు మాజీ సర్పంచ్ సొక్కుల లతామోహన్ రెడ్డి,జూపల్లి గణేష్ స్వప్న దంపతులు,సాయివరున్‌రెడ్డి,రాళ్లబండి విష్ణువర్ధన్,రాళ్లబండి గాయత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భవానిమాత మాల వేసుకున్న స్వాములు దిలీప్ కుమార్ భవాని,అలువాల సతీష్ భవాని,బాల నరసింహభవాని, బన్నీ భవాని,సాయి భవాని,శశి కుమార్ భవాని,శ్రవణ్ కుమార్ భవాని, మహాలక్ష్మి మాత వైష్ణవి మాత, ధరణి మాత, భావన మాత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత.

__తిరుమలగిరి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త.__

దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా 9వ రోజు మంగళవారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో



అమ్మవారు దుర్గదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా అర్చకులు భాస్కర్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత కి ప్రత్యేక అలంకరణ చేసి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు అమ్మవారి అనుగ్రహం ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు వై నరేష్ రాపాక సోమేశ్ జమ్మిలాల్ నవీన్ కిరణ్ కమిటీ నిర్వాకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబాలకు హార్దిక సాయం.

__తిరుమలగిరి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త.__

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో ఈ మధ్యకాలంలో మరణించిన కుటుంబాలకు తిరుమలగిరి మండల కాంగ్రెస్ నాయకులు. కుంభం సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మరణించిన పుల్లూరి ఎల్లయ్య కుటుంబ సభ్యులకు మరియు పుల్లూరి ముత్తమ్మ కుటుంబాన్ని సభ్యులకు



మంగళవారం నాడు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు వేరువేరుగా ఒక్కొక్క కుటుంబానికి రూపాయలు 5000 నగదు 50 కేజీల బియ్యంఅందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని మన గ్రామంలో చనిపోయిన వారికి ప్రతి ఒక్కరికి తన వంతు సహాయంగా చేస్తానని ఆయన అన్నారు ఏ ఆపద వచ్చినా మీ అందరికీ నేను ఉంటానని ఇదే కాకుండా సీఎంఆర్ హాస్పిటల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న మీ వెన్నంటే ఉంటూ ఆయన తెలిపారు వెలిశాల గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తనను కలవుచునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దలతో ఏపూరి అవిలయ్య ఏపూరి వీరమల్లుయువ నాయకులు ఏపూరి యాకన్న ఏపూరి ఎల్లయ్య గాజె వీరయ్య ఏపూరి రవీందర్ ఏపూరి భగవంతు ఏపూరి మైసయ్య ఏపూరి సోమయ్య కుంభం యాదయ్య దుపటి రాములు ఆకుల వీరయ్య బొమ్మెర యాకన్న పొన్నం వెంకన్న మొగిలి ప్రసాద్ అనీల్ గౌడ్ గిలకత్తుల వెంకన్న బుర్రి వెంకట్ రెడ్డి పల్లె కృష్ణ గౌడ్ అనగంటి సోమయ్య గౌడిచర్ల చంద్రబాబు సందీప్ చారి జేరుపోతుల సోమయ్య కుంభం యాకన్నా బొమ్మెర మధు గౌడ్ కుంభం సుమన్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఘనంగా ఆయుధపూజ

__సూర్యాపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:__

దేవీ నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ నరసింహ.దసరా నవరాత్రుల సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఆయుధ పూజను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ



ఐపీఎస్ గారు పాల్గొన్నారు ఆయుధాలకు, పోలీస్ వాహనాలకు పూజ చారు. ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపు కోవడంలో భాగంగా ఈరోజు ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్బంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి దసరా పండుగ, నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పీ లు ప్రసన్న కుమార్, డిసిర్బి డిఎస్పీ రవి,ఏఆర్ డిఎస్పీ నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ లక్షి ్మనారాయణ, ఆర్ఐలు అశోక్, సురేష్, సాయిరాం, రాజశేఖర్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సహజం..

__నూతనకల్.. సెప్టెంబర్ 30 ప్రభాతవార్త.__

.ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మైనం రామచంద్రయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. ఉద్యోగ విరమణ పొందిన వారు సమాజ సేవలో ముందుండాలని అన్నారు.అనంతరం రామచంద్రయ్య వరలక్షి ్మ దంపతులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వంశీరాజ్,సర్వేయర్ శైలజ,ఆర్ఐ హసన్ మహమ్మద్,శీరగాని సందీప్,జటంగి సందీప్, జిపిఓ లు హుస్సేన్,నరసింహారావు, అనిల్,యూసుఫ్,రాములు, సురేఖ,సరిత, భాగ్యలక్షి ్మ తదితరులు ఉన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కాపాడటం మాకు ప్రధాన కర్తవ్యమే. కమిషనర్ హన్మంత రెడ్డి.

__సూర్యాపేట , సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:__

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట మునిసిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు , కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. జిల్లా ఆరోగ్య శాఖ సహకారంతో జరిగిన ఈ హెల్త్ క్యాంపులో పారిశుద్ధ్య సిబ్బందికి ఎచ్.బిశాతం, జి ఆర్ పి.ఎస్ , బి పి , జ్వరం ప్రొఫైల్, రక్త పరీక్షలతో పాటు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలు అందించారు.ఈ సందర్భంగా మునిసిపాలిటీ కమిషనర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ, పట్టణ శుభ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణపై మునిసిపాలిటీకి ప్రత్యేక శ్రద్ధ ఉందిఅన్నారు . వారిని ఆరోగ్యంగా ఉంచడం సమాజ కర్తవ్యమే" అని అన్నారు.ఆరోగ్య శిబిరంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రమ్య, డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ సుశాంక్, సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏ యెన్ ఎమ్ లు మరియు శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.




# సూర్యాపేట వార్త

## పండగ పూట పస్తులేనా అంటున్న మిషన్ భగీరథ కార్మికులు..

### ఐదు నెలల నుండి వేతనాలు రాకపోవడంతో మిషన్ భగీరథ కార్మికుల అవస్థలు..

__నూతనకల్.. సెప్టెంబర్ 30 ప్రభాతవార్త..__

చిల్పకుంట్ల మిషన్ భగీరథ ప్లాంట్ లో పనిచేస్తున్న వర్కర్స్ గత ఐదు నెలల నుండి వేతనాలు చెల్లించకపోవడంతో దసరా పండగ దగ్గరికి రావడంతో కార్మికుల్లో భయాందోళనకు గురవుతూ పండగ పూట పస్తులు ఉండటమేనా అంటూ ఆవేదన చెందుతూ మంగళవారం మిషన్ భగీరథ ప్లాంట్ ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ



ప్రగతిశీల మిషన్ భగీరథ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్( ఐఎఫ్టియు) అధ్యక్ష కార్యదర్శులు ఎల్.రమేష్, బత్తుల హరికృష్ణ లు పాల్గొని మాట్లాడుతూ గత 5 నెలల వేతనాలు చెల్లించాలని యాజమాన్యానికి, అధికారులకు అనేక దఫాలు వేడుకున్నా చెల్లించకుండా నిరక్ష ్యల్లి వహించడంతో, నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.దసరా పండుగ అక్టోబర్ 2న ఉన్న నేపథ్యంలో తమ కుటుంబ సభ్యులు పండగపూట పస్తులతో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అప్పులు చేసుకొని బండ్లలో పెట్రోల్ పోసుకొని డ్యూటీ చేస్తూ అవస్థలు పడుతున్నా యాజమాన్యం కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా నేరుగా కార్మికుల ఖాతాలోకి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.వేతనాలు చెల్లించాలని కోరినా రేపు,మాపు అనుకుంటూ కంపెనీ యాజమాన్యం వాయిదా లేస్తూ కార్మికుల ను నిరాశ, నిస్పృహలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రేపు మధ్యాహ్నంలోపు యాజమాన్యం వేతనాల చెల్లించకపోతే సమ్మెకు దిగుతామని, గ్రామాలకు వాటర్ వెళ్లకుండా నిలుపుదల చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ మొగుళ్ళ గోపాల్, ఉపాధ్యక్షులు కూసు ఉప్పలయ్య, గంట రామకృష్ణ, చంద్రయ్య,సైదులు,శేఖర్ లక్ష ్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి..

__నూతనకల్.. సెప్టెంబర్ 30 ప్రభాతవార్త.__

.ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,మీర్ సికిందర్, మాజీ వార్డ్ మెంబర్ పసుల రవి యాదవ్,అవిలయ్య,అంజిబాబు, బండపల్లి మహేష్,పాల్వాయి శ్రీను,ఎన్ ఎస్ యు ఐ అశోక్, బజరంగ్ దళ్ యూత్ కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కార్యకర్త అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడాలి

మద్దిరాల /సెప్టెంబర్ 30: ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్‌కె రజాక్ అన్నారు.



మంగళవారం నాడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో గెలిచే అభ్యర్థులకే పార్టీ అభ్యర్థులుగా ప్రకటించడం జరుగుతుందని అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కంకణం కట్టుకొని గెలుపు కోసం కృషి చేయాలని కోరారు ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొండూరు విష్ణువర్ధన్ రెడ్డి యాకయ్య రావుల వెంకన్న గోర్కొండ మల్లేష్ నాగేల్లి శ్రావణ్ దామర్ల వెంకన్న రాజు వడ్డానం మధుసూదన్ పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

## అన్ని పార్టీలు మాదిగలకే జెడ్పిటిసి టికెట్ ఇవ్వాలి

మద్దిరాల /సెప్టెంబర్ 30: ప్రభాతవార్త:

తుంగతుర్తినియోజకవర్గంలోని నూతనకల్ మద్దిరాల జిల్లా పరిషత్ ఎన్నికలలో ఎస్సీ లకు కేటాయించినందున ఆ యొక్క సీట్లలో ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి టికెట్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పాల్వాయి బాలయ్య డిమాండ్ చేశారు. మండల



కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ కులాలలో 90 శాతం గా మాదిగలు ఉన్నందున ఈ రెండు మండలాల్లో జడ్పిటిసి టికెట్, నూతనకల్ ఎంపీపీ మాదిగలకే కేటాయించాలని లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఏకపక్షంగా మాదిగల ఉమ్మడి అభ్యర్థిని నిలబెడుతుందని పేర్కొన్నారు అన్ని పార్టీలలో ఉన్న మాదిగలను గుర్తించి వారికే టికెట్ ఇవ్వాలని కోరినారు. ఈ సమావేశం లో మద్దిరాల ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ కొడిశాల లింగయ్య, నూతనకల్ యం ఆర్ పి యస్ అధ్యక్షుడు గంగాధరి లక్ష్మీ కాంత్, సీనియర్ నాయకుడు రాంపాక సత్తయ్య, రాంపాక వెంకన్న, మొరగుండ్ల వీరన్న, ఉపేందర్, కరుణాకర్, ఉప్పలయ్య విజయ్, రాజు పాల్గొన్నారు

## అన్ని దానాలకెల్లా అన్నదానం గొప్పది.

సూర్యాపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :

పట్టణంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని 18 వార్డు లోఏర్పాటు చేసిన కనక దుర్గమ్మ అమ్మ విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ అన్నదానం కార్యక్రమాన్ని సోమగాని రమణయ్య, కమల గారి జ్ఞాపకార్థం, వారి కుమారుడు వై.ఎస్.ఆర్ ప్రసాద్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం గొప్పదిఅని . భగవంతుని ఆరాధనలో భాగంగా పేదలు, అవసరమైన వారికి తిండి అందించడం ఎంతో పుణ్యఫలదాయకం. మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం నాకు గౌరవకరం. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత వరకు ఇటువంటి సత్కార్యాలలో పాల్గొనాలని పేర్కొన్నారు.అన్నదానంలో స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో కట్కూరి వెంకట్ రెడ్డి,కమిటీ సభ్యుల సాయి కుమార్ రూప్ నాథ్ నగేష్ గోపి సందీప్ మహేష్ నరేష్ వినయ్ నవీన్.



## ఎన్నికల నిబంధనలు పాటించాలి

ఆత్మకూర్ ఎస్, సెప్టెంబర్ 30 ప్రభాత వార్త

స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నికల కమిషన్ సూచనల పై మండల పరిషత్ కార్యాలయంలోఎంపీడీవో హసీం, తహసిల్దార్ అమీన్ సింగ్, ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ఎన్నికల నిబంధనలపై మంగళవారం పంచాయతీ కార్య



దర్శులు, జి పి ఓ లకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎన్నికల నిబంధన ప్రకారం గోడలపై పార్టీలకు సంబంధించిన రాసిన రాతలను ప్రచారాలను, తొలగించాలని వారు తెలిపారు. జెండాలు, పార్టీల దిమ్మెలు, నాయకులు నేతల విగ్రహాలకు ముసుగులు వేయాలని తెలిపారు. గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు మూసివేయాలని బహిరంగ ప్రదేశాల్లో మద్య సేవించిన నలుగురు కంటే మించి గుమికూడిన చట్టపరమైన చర్యలు ఉంటామని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, జిపిఓలు పాల్గొన్నారు.

## బి సి రిజర్వేషన్ అడ్డుకొనే కుట్ర చేసే రెడ్డి నాయకుల ప్రయత్నాలు సిగ్గు చేటు

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్30(ప్రభాత వార్త )

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకొని బడుగు బలహీన వర్గాలకు చట్ట సభల్లో సరియైన ప్రాతినిధ్యం లభించేలా 42శాతం రిజర్వేషన్ ను దేశంలో మొదటి సారిగా మన రాష్ట్రంలో అమలు చేస్తుంది. ఈ ప్రయత్నంను అడ్డుకొని ప్రభుత్వంను బలహీన వర్గాలకు అధికారం అందకుండా కుట్రపూరితంగా ప్రత్యర్థి తొత్తులుగా మారి రెడ్డి జాగృతి అధ్యక్షుడు మాధవరెడ్డి కోర్టుకు వెళ్లడం సిగ్గు చేటు అని యువజన జిల్లా కాంగ్రెస్ నాయకులు సాయిని మనోహర్ ముదిరాజ్ విమర్శించారు. దేశ, రాష్ట్ర జనాభాలో 52శాతం పైగా ఉన్న బి సి లకు 42 శాతం ఇస్తే కూడా కోర్టు ఎక్కడం చాలా జుగుప్సాకారం అని అన్నారు. 6శాతం ఉన్న ఓ సి లకు 10 శాతం విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ ఇచ్చినప్పుడు ఒక్క బి సి నాయకుడు అయిన వ్యతిరేకించడా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కోర్టులో వేసిన పిటిషన్ వెనక్కి తీసుకోకపోతే ఉద్యమం ఉధృతం చేసి తరిమి కొడుతామని హెచ్చరించారు

## ఘనంగా కొనసాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ రెండవ లైన్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల 17వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన అమ్మవారి విగ్రహం వద్ద దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.గత 17 సంవత్సరాలుగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, మానస్ స్వర్ణసింగ్, గంజి సంతోష్ కుమార్, గోరుగంటి దామోదర్ రావు, బెక్కం వెంకటేశ్వర్లు, వంగవీటి మధుసూదన్, పత్తేపురం లింగయ్య, మేరుగు హేమలత, సునీత, కళమ్మ, లక్ష్మి, జానకి, రేణుక, పద్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## దుర్గ మాతగా అమ్మవారి దర్శనం

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్30(ప్రభాత వార్త )

జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నృసింహ



ఆలయ సన్నిధానంలో వైభవంగా ప్రతిష్టించిన అమ్మ వారు తొమ్మిదో రోజు దుర్గ మాత అలంకరణలో దర్శనం ఇచ్చి భక్తులకు కనువిందు చేశారు. ఈ పూజారి రాజు శర్మ గారు మాలధారులు భక్తులతో ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిన్నే అశ్విన్, సాయిని మనోహర్, మాధవ్, దాతలు లింగంపల్లి సైదులు, మల్లెబోయిన యాదగిరి, మామిడి శ్రీను, సాయి, సిద్దార్థ, కళ్యాణ్, దావుల నాగరాజు, యల్ సాయి, మహిళా మాతలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ దుర్గ భవానికి ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు.

తిరుమలగిరి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో శ్రీ దుర్గా భవాని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ



వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్ మరియు కాంగ్రెస్ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గ భవాని ఆశీస్సులు అందరి పైన ఉండాలని అందరూ ఆనందంగా అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత దేశంలో ప్రతి పండగ కుల మతాలకు అతీతంగా ఆప్యాయత అనురాగాలతో ఒకరినొకరు మనస్ఫూర్తిగా ఒకరికొకరు స్నేహభావంతో ఉంటూ బంధాల మధ్య ఏ చిన్న రాగద్వేషాలు ఉన్న అవన్నీ మర్చిపోయి, ఉన్న జీవితాన్ని హాయిగా ఉండాలన్నారు ఆ దుర్గ భవాని కరుణ కృపా కటాక్షాలు ఎల్లవేళలా అందరి పైన ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవతను కోరుకుంటున్నాను అని అన్నారు. పూజా కార్యక్రమంలో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు ,పెద్ద ఎత్తున భక్తులు, నాయకులు తదితరులు పాల్గొని శ్రీ దుర్గా భవాని అమ్మవారిని దర్శించుకున్నారు.

## దసర ఉత్సవ సన్నాహాలలో భాగంగా నిర్వాహకులకు ఆయుధ బహుకరణ

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 30(ప్రభాత వార్త)

జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామంలో పాండవ వంశీయులైన ముదిరాజులు లోక కళ్యాణం కొరకు జరిపే దసర ఉత్సవంలో భాగంగా గ్రామ బొడ్రాయి దగ్గర గురువారం జరిగే ఉత్సవ కార్యక్రమములో భాగంగా నిర్వాహక వీరుడు మేకల నర్సయ్య కుటుంబంకు సోమవారం కుల పెద్దలతో కలిసి గత సంవత్సర నిర్వాహకులు లింగంపల్లి సీతారాములు మరియు వారి వంశస్తులు ఆయుధం బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా కుల పెద్దలు ప్రత్యేక పూజలు చేసి వీర తిలకం దిద్ది సంకల్ప సిద్ధి కలగాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కనుకు శ్రీను, సాయిని యోగానందం,భైరబోయిన పెద్దయ్య, కోమరి వీరయ్య, లింగంపల్లి సైదులు, కట్టెల మల్లయ్య,సాయిని శేఖర్, భైరబోయిన ప్రభాకర్, గుడిసె లింగయ్య,మేకల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు



## భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు

మాడుగులపల్లి, సెప్టెంబర్ 30ప్రభాత వార్త



నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అభంగాపురం గ్రామంలో దుర్గా మాతకు గ్రామస్తులు బోనాలు సమర్పించారు. బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాతకు గ్రామంలోని భక్తులు గడపకో బోనమెత్తి ఊరేగింపుగా దుర్గమ్మ అలయానికి వెళ్లినట్లు బోనాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మేళ తాళాలు కోలాటాలు నృత్యాలతో బోనాలు ప్రధాన వీధుల గుండా ఆటపాటలతో తిరుగుతూ అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆలయాల ఎదుట నిమ్మకాయలతో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి అగ్నిగుండాల ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దుర్గాదేవి మాల వేసిన స్వాములు పలువురు భక్తులు అగ్నిగుండాల గుండా నడిచి తమ భక్తిని చాటుకున్నారు. ఈ అగ్నిగుండాలను చూసేందుకు గోగువారి గూడెం గజలాపురం పెద్దదేవలపల్లి పూసలపాడు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందలాదిమంది భక్తులు తరలి వచ్చారు. సర్వ దుఃఖాలకు మూలమైన ఖిఅరిషడ్వర్గాలుఖి కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాశ్చర్యంలను దహించి వేసి ప్రశాంత జీవితాన్ని సిద్ధింపచేసే ఖిఅగ్నిగుండాలఖి ప్రవేశ కార్యక్రమ లో, అమ్మవారి దయతో పాడిపంటలు మంచిగా పండాలని, గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో అమ్మవారి ని వేడుకున్నట్లు తెలిపారు.

## అమ్మవారి అభిషేకధాతలకు ఘణ సన్మానం...

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 30



నవరాత్రులలో భాగంగా దుర్గామాత మండపాలలో నిర్వహిస్తున్న అమ్మవారి అభిషేకాలకు నార్కట్పల్లి ప్రముఖ వ్యాపారవేత యాదవ్ వెంకన్న సునీత దంపతులు అమ్మవారి అభిషేకానికి కావాల్సి న సామాగ్రి అందజేశారు సోమవారం ఉదయం నుండి అమ్మవారికి పంచామృలతో అభిషేకం నిర్వహించారు, అనంతరం అమ్మవారి వద్ద వారికి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో, ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి మాజీ ఎంపీటీసీ దుబ్బాక శ్రీధర్, మాజీ వార్డు సభ్యులు పుల్లెంల మహేష్, పుల్లెంల శీను, మరియు కమిటీ సభ్యులు దుర్గామాత మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి కోచింగ్ లేకుండా మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన నార్కట్పల్లి మండల మహిళ

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 30



మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన దయ్యాల శ్రీలత మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం ఎంతో గర్వకారణం అని గ్రామ ప్రజలు అన్నారు, దయ్యాల భిక్షం, జంగమ్మల కుమార్తె దయ్యాల శ్రీలత అసాధారణ విజయాన్ని సాధించారు. ప్రభుత్వ పాఠశాలలోనే చదువుచిన్నతనం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న ఆమె, జెడ్ పి హెచ్ ఎస్ ఎల్లారెడ్డి గూడంలో విద్యనభ్యసించారు, గ్రూప్ 2, 3, 4లో అద్భుత ఫలితాలు ఇటీవల విడుదలైన టి జి ఎస్ సి గ్రూప్ అప్ 2 లో ఉత్తీర్ణత సాధించి, తెలంగాణ సచివాలయంలోని సాధారణ పరిపాలన విభాగంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఎంపికయ్యారు. అలాగే గ్రూప్ 3 , గ్రూప్4 ఉద్యోగాలు కూడా సాధించడం విశేషం. ప్రస్తుతం తెలుగు విశ్వ విద్యాలయంలో ఉద్యోగం ప్రస్తుతం తెలుగు విశ్వవిద్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్నారు. పట్టుదల, భర్త ప్రోత్సాహం విజయ రహస్యంవివాహం తరువాత భర్త సహకారం, స్వంత పట్టుదలతో ఎలాంటి కోచింగ్ లేకుండా ఈ విజయాలను సొంతం చేసుకున్నారు. గ్రామానికి గర్వకారణంగా నిలుస్తున్న శ్రీలతకు గ్రామస్థులు, బంధుమిత్రులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## మట్టిపల్లి యాదగిరి కుటుంబానికి ఆర్ధిక సాయం..

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 30



తెలంగాణ ఉద్యమంలో ఎంతో పోరాడి ఎల్బీనగర్లో శ్రీకాంత్ చారి చేసిన విధంగా యాదగిరి కూడా నార్కట్పల్లి కరెంటు స్తంభం ఎక్కి ప్రాణ తాగానికైనా సిద్ధమైన అలాంటి వ్యక్తి అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని, అదేవిధంగా 25 సంవత్స రాలు నుండి అయ్యప్ప మాల వేసి ఎంతోమంది అయ్యప్ప భక్తులను తయారుచేసిన గురుస్వామి అని తాను ఎప్పుడు కూడా సొంతానికి ఆలోచన చేయకుండా నిస్వార్ధపరుడని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ బెల్లీ వెంకన్న స్వామి అన్నారు, తాను ఆర్థికంగా ఎదగలేదని ఎప్పుడు పదిమంది కోసం ఆరాటపడే వ్యక్తి అని ఆయన కొనియాడారు, ఈ సందర్భంగా వారి కుటుంబానికి అయ్యప్ప మాలధారులు అందరు కలిసి, లక్ష రూపాయల చెక్కుని కుటుంబ సభ్యులకు అందజేశారు, ఆర్థిక సహాయం చేసిన వారిలో ఏళ్ల వెంకన్న, పెండోటి సోమయ్య, పర్రి పాటి గోపాల్, నడింపల్లి మహేష్, నడింపల్లి నాగరాజు, జినకల కార్తీక్, పర్రేపాటి లింగస్వామి, నదుంపల్లి నరేష్, అయ్యప్ప మాలదారులు తదితరులు ఇచ్చారు. శ్రద్ధాంజలి మట్టిపల్లి యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పాశం శ్రీనివాస్ రెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్ కె సమ్మర్ పాల్గొన్నారు.

## టాస్ పై అవగాహన కార్యక్రమం

మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు



**మాడుగులపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాత వార్త** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సెంటర్ లలో, చదువును మధ్యలో మానేసి పాఠశాల విద్యకు దూరమైన మహిళలు, పురుషులకు తిరిగి పదవ తరగతి, ఇంటర్ విద్యను అభ్యసించేందుకు మండలంలోని, ఆగమోత్కూర్ ఉన్నత పాఠశాలలో అందుబాటులో ఉన్న స్టడీ సెంటర్ లో చేరి విద్యనభ్యసించి, భవిష్యత్తు కు, బంగారు బాటలు వేసుకొని జీవితం లో సంగర్వంగా నిలబడేందుకు చక్కటి సదావకాశం అని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమం లో మండల విద్యాదికారి వెంకటమ్మ, తహసీల్దార్ సరోజపావని, ఇంచార్జి ఎంపిడిఓ సంగీత, ఏపీఎం మధుసూదన్, ఆగామోత్కూర్ ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, వివిధ గ్రామాల విఓఏ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా వాహనాల రాక పోకలు

మాడుగులపల్లి, సెప్టెంబర్ 30ప్రభాత వార్త



మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పండగైన దసరా పండగ సందర్భంగా, రాష్ట్ర రహదారి పై వాహనాల రద్దీ పెరిగి ట్రాఫిక్ సిగ్నల్ లేక పోవడం, మైనర్లు వాహనాలు నడపడం, పండుగ కావడంతో మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రయాణికులు ఎక్కువ మొత్తం లో రాకపోకలు కొనసాగిస్తున్నందున, ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉన్నందున, ఇక్కడ ట్రాఫిక్ నియంత్రణ కు పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పల్లె ప్రకృతి వనం నరికివేత

ఆలేరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:



పల్లె ప్రకృతి వనాన్ని నరికి వేసిన సంఘటన మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జరిగింది. గత ప్రభుత్వం హయాంలో పర్యావరణ పరిరక్షణ కోసం కొలనుపాక గ్రామం లో దుర్గమ్మ గుడి వద్ద 2020 సంవత్స రంలో పల్లె ప్రకృతి వనాన్ని ఎకరం ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేశారు. వీటిలో పూలమొక్కలు మరియు చల్లదానిచ్చే పలు మొక్కలు నాటి చుట్టూ ఫెన్సింగ్ వేసి పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు చెట్లను కోసే మిషన్ల సహాయంతో ప్రకృతి వనంలోని "కోర్ కార్పస్ " అనే చెట్లను నరికివేసి వాటిని డీసీఎం లో తరలించేందుకు యత్నించారు. దీంతో విషయం తెలుసు కున్న కొలనుపాక గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి అడ్డుకున్నారు. కొంతమంది గ్రామస్తుల ఫిర్యాదుతో సమాచారం అందుకున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డిని వార్త వివరణ కోరగా కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు పల్లె ప్రకృతి వనాన్ని ధ్వంసం చేసి నరికి వేసింది నిజమేనని తెలిపారు. తదుపరి చర్య నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తామన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



**ఆలేరు ,సెప్టెంబర్ 30 ,ప్రభాతవార్త:**

ఆలేరు మండలం శారాజీపేట గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గింగిడి మహేందర్రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. చేరిన వారిలో మండల మాజీ వైస్ ఎంపీపీ బెజరం రవి గౌడ్, మాజీ సర్పంచ్ బెజరం రజిని, సిల్క్ రేణుక వెంకటేష్, సిల్క్ నిరోషా, పుట్టల స్వామి, గణేష్ ,బాలరాజు, అంజయ్య, పెండ్యాల ప్రకృతి, రాజులతో పాటు సుమారు 200 మంది టిఆర్ఎస్లోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల ఆద్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, పార్టీ సెక్రటరీ జనరల్ రచ్చ రాంనర్స య్య, గ్రామశాఖల అధ్యక్షులు బండ మహేందర్, ఆశయ్య, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీధర్, ఉపసర్పంచ్ కంది మహేందర్, అశోక్ గౌడ్, శ్రీధర్ గౌడ్, శనిగారం రవి, కడారి బాలయ్య, రచ్చ కావ్య , సిద్దేశ్వర్, సముద్రాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేణికుంట గ్రామంలో మహా చండి హోమం



**రాజాపేట సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

రేణికుంట గ్రామంలో మంగళవారం శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా 9వ రోజు అమ్మవారు మహా కనకదుర్గా దేవి రూప అలంకృతురాలై భక్తులకు దర్శనమిచ్చారు. భవాని సేన సభ్యులు ఘనంగా మహా చండి హోమం నిర్వహించారు. అర్చకులు చలివేదుల రాజేశ్వరశర్మ పంతులు ఆధ్వ ర్యంలో ఘనంగా మహాచండీ హోమం పూర్తి జరిగింది. దంపతులు పూజా కార్యక్రమా లలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేసారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారి విశిష్టతను తెలియజేస్తూ సమస్త సమస్యల నుండి భక్తులను కరుణించే దేవి దుర్గాదేవి అని సమస్త రూపాలు కూడా అమ్మవారి రూపాలే అని అందరికీ కూడా అధిష్టానదైవమై సమస్త శక్తులు అన్నీ కూడాను సర్వ శక్తిమయి అమ్మవారే అని దుర్గామాత విశిష్టతను భక్తులకు తెలియ జేశారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని ఆ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసారు.

# వర్షాలతో దెబ్బతిన్న మూసి వంతెన రోడ్లుస్తంభించిన రాకపోకలు

*బీబీనగర్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):*

ఇటీవల వరుసగా కురిసిన వర్షాలతో మూసి ఉగ్రరూపం దాల్చి ప్రవహించడంతో మూసి వంతెన రోడ్డు పూర్తిగా దెబ్బ తిన్నాయి.గత కొద్ది రోజులుగా హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షానికి మండల పరిధిలోని రుద్రవెల్లి గ్రామం వద్ద మూసి వరద ఉగ్రరూపం దాల్చింది. దీంతో వంతెన పైనుండి వరద వృద్ధి ఎక్కువ కావడంతో వంతెన రోడ్డు పూర్తిగా తీవ్రంగా దెబ్బ తిన్నది. బీబీనగర్ పోచంపల్లి మండలాల మధ్య వాహన రాకపోకలు నిలిచిపోయాయి. వంతెన నిర్మాణం ప్రారంభమై పిల్లర్ల వరకే పనులు జరిగి ఆగిపోయాయి. దీంతో రెండు మండలాల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు అధికారులు వంతెన నిర్మాణం పున ప్రారంభించి పూర్తిచేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. వర్షం వచ్చినప్పుడల్లా వాహన రాకపోకలు





నిలిపివేయడంతో అనేక అవస్థలు పడుతున్నారు. పండుగల వేళ రెండు మండలాల మధ్య ప్రధాన రహదారి దెబ్బతినడంతో ఇరు మండలాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెన నిర్మాణం చేపడతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం ఉన్న బ్రిడ్జి కాస్త దెబ్బ తినడం తో ప్రజలు నానా అవస్థలు పడటం పరిపాటిగా మారింది. స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ఈ మార్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం వల్ల ప్రజలు అవస్థలకు గురికావలసిన పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుని స్తంభించిపోయిన ఫైవ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):*

భువనగిరి మండలం జమ్మాపూరం గ్రామంలో మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్ని పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రెండో విడతలో కేటాయిస్తామని తెలిపారు. అధికారులు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేసి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆకస్మికతనిఖీలు చేసిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

### ఉరుకులు ,పరుగులు తీసిన కలెక్టరేట్ సిబ్బంది

*భువనగిరి, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):*

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఊహించని పరిణామాలు చోటుచేసుకున్నాయి. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు ఆకస్మికంగా పలు శాఖల కార్యాలయాలను పరిశీలించడంతో సిబ్బంది ఉరుకులు పరుగులు తీశారు.ఆకస్మిక తనిఖీలలో భాగంగా ఆయన జిల్లా విద్యాశాఖ కార్యాలయం, ఐసిడిఎస్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయాలను తనిఖీ చేశారు. మొదట ఆయన నేరుగా హాజరు రిజిస్టర్లు పరిశీలించి సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. సెలవు దరఖాస్తు లేకుండానే విధులకు రాకుండా ఎగనామా పెట్టిన వారు ఎవరో వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడానికి ఉండాలని,నిర్లక్ష్యంగా మొక్కుబడిగా విధులకు హాజరు అయితే సిబ్బందిపై తప్పనిసరిగా శాఖాపరమైన చర్యలు తీసుకుంటా.మన్నారు. ప్రజా సేవలను మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్కరుసమయానికికార్యాలయాల కురావాలని,ఇది కేవలం తనిఖీ మాత్రమే కాదని,ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే బాధ్యతను గుర్తు చేసే చర్యనని హెచ్చరించారు.ఆయన ఆకస్మిక తనిఖీలతో కలెక్టరేట్ ప్రాంగణంలో కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొంది. సిబ్బంది హడావుడిగా ఫైళ్లను సర్దుకోవడం, కొందరు తమ గైర్హాజరు కారణాలను వివరించడం కనిపించింది. ఇలాంటి తనిఖీలను తరచూ చేస్తుండాలని,ప్రతి రోజు ఇలాగే ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తే, అధికారులు, సిబ్బంది మరింత క్రమశిక్షణతో పనిచేస్తారని,అప్పుడు మాత్రమే ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కారం అవుతాయని పలువురు వ్యాఖ్యానించారు.




# దుర్గమాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

### రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):*

జగన్మాత దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని డి మార్ట్ సమీపంలోని శ్రీనివాస కాలనీలో సూర్యసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన అమ్మ వారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.తొమ్మిది రోజుల పాటు నియమనిష్టలతో జరుపుకునే దేవీ నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.

# స్వర్ణగిరిలో ఘనంగా శ్రీవారి పవిత్రోత్సవాలు

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త :*

భువనగిరి జిల్లా కేంద్ర పరిధిలోని స్వర్ణ గిరి దేవాలయంలోనిఅఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడికి శ్రాస్త్రోక్తంగా అర్చించడం బ్రహ్మాదులకు కూడా సాధ్యంకానిపని. అలాంటిది సామాన్య మానవులు జరిపించే శాస్త్రోక్త విధానమైన భగవత్పూజావాధానం అజ్ఞాత దోషావహం,అతిదుస్సాధ్యం, ఇందు ద్రవ్య మంత్రతంత్రాది తెలిసి తెలియని దోషాలు , ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి అర్చనాది కర్మల యందుగల దోష శాంతి కోసం ప్రాయశ్చిత్తం అత్యావశ్యకం. సంవత్సరార్చనయందు దోష నివృత్తి కొరకు మాత్రమే కాక సర్వజ్ఞఫలప్రదం , ఆయురారోగ్యప్రదం , సర్వదోషోపశమనం , సర్వకామసమృద్ధి , లోక శాంతి మొదలైన శుభ ఫలితాలకు ఈ పవిత్రోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరపాల్సి ఉంటుంది. అర్చామూర్తిగా స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారు అవతరించి సుమారుగా 20 మాసాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 20 మాసాలలో శ్రీవారికి జరిపిన నిత్యోత్సవ, వారోత్సవ,మాసోత్సవ,వార్షిక బ్రహ్మోత్సవాలలో కొన్ని సర్దుబాట్లు జరిగి ఉండవచ్చు. వీటి పరిహారం కోసం అక్టోబర్ 3 శుక్రవారం నుండి స్వర్ణగిరి శ్రీనివాసుడికి ఘనంగా పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు దారాలతో తయారు చేసిన మాలలతో అలంకరించి వాటిని భక్తులకు అందజేస్తారు. కావున స్వర్ణగిరి శ్రీనివాసుడికి జరిగే ఈ పవిత్రోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యాదాద్రి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య అనుగ్రహానికి పాత్రులు కావలసిందిగా కోరారు.శ్రీ మాత్పరమహంస పరివ్రాజకులు , శ్రీ శ్రీ శ్రీ తిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి పరిపూర్ణ దివ్య మంగళ శాసనానతో అక్టోబర్ 3 శుక్రవారం నుండి అక్టోబర్ 7 మంగళవారం వరకు నిర్వహించబడు కార్యక్రమాల వివరాలు.3 అక్టోబర్ శుక్రవారంతెల్లవారుజామున సుప్రభాత సేవ,ఉత్సవారంభ స్నపనం (అభిషేకం) అలంకరణ , సహస్రనామార్చన,వేద పారాయణం,తీర్థ ప్రసాదం , గోష్ఠి,సూర్యప్రభ వాహన సేవలు,సాయంత్రం 5 గంటల నుంచి విష్ణు సహస్రనామ పారాయణం,చతుర్వేద స్వస్తి, శాత్తుమొర్రై,తీర్థ ప్రసాదం , గోష్ఠి,పెద్ద శేష వాహన సేవలు నిర్వహించబడును. 4 అక్టోబర్ శనివారం సుప్రభాత సేవ,శ్రీనివాసుడికి వసంతోత్సవ సేవ,వేద పారాయణం,తీర్థ ప్రసాదం , గోష్ఠి,గజవాహన సేవ, సాయంత్రం సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం , భగవదనుజ్ఞ,శ్రీ విశ్వక్సేన ఆరాధన,పుణ్యాహవాచనం , రక్షాబంధనం , మృత్సంగ్రహణం , అంకురారోపణం , పవిత్రాదివాసం,బలిహరణం , శాత్తుమొర్రై,తీర్థ ప్రసాదం , గోష్ఠి,హనుమంత వాహన సేవలు నిర్వహించబడును. 5 అక్టోబర్ ఆదివారం సుప్రభాత సేవ,సేవా కాలం , ఆరణిమధనం,యాగశాల ప్రవేశం,మూర్తి కుంభ ఆరాధన, పవిత్ర ఆదివాస హోమం , మూల మంత్ర హవనం , ఉత్సవమూర్తికి నవకలశ స్నపనం,పవిత్రారోపణం , నిత్య పూర్ణాహుతి,తీర్థ ప్రసాదం,గోష్ఠి,కల్పవృక్ష వాహన సేవలతో పాటు సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం,ద్వారతోరణ , ధ్వజకుంభారాధన , చతుస్థానార్చన,మూలమంత్ర హవనం,పూర్ణాహుతి,తీర్థ ప్రసాదం,గోష్ఠి,చంద్రప్రభ వాహన సేవలు నిర్వహించబడును. 6 అక్టోబర్ సోమవారం సుప్రభాతం , సేవా కాలం , వేద పారాయణం , ద్వార తోరణం , ధ్వజ కుంభారాధన , చతుస్థానార్చన , మూలమంత్ర హోమం , సహస్ర తులసి అర్చన , నిత్య పూర్ణాహుతి , తీర్థ ప్రసాదం , గోష్ఠి , చిన్న శేష వాహన సేవలు అదే రోజు సాయంత్రం విష్ణు సహస్ర నామ పారాయణం , ధ్వజ తోరణ , ధ్వజ కుంభారాధన , చతుస్థానార్చన , మూలమంత్ర హవనం , పూర్ణాహుతి , తీర్థ ప్రసాదం , గోష్ఠి , సర్వభూపాల వాహన సేవలు నిర్వహించబడును. 7 అక్టోబర్ మంగళవారం సుప్రభాత సేవ , సేవా కాలము , చతుస్థానార్చన , మూలమంత్ర హవనం , పవిత్ర ఆవరోహణం , అష్టోత్తర శత కళశాభిషేకం , మహా పూర్ణాహుతి మహా కుంభ సంప్రోక్షణం , శాత్తుమొర్రై , తీర్థ ప్రసాదం , గోష్ఠి , పవిత్ర ప్రధానం , ఆచార్యసన్మానం , ఋత్విక్ సన్మానం , వేద ఆశీర్వచనం , ఉత్సవ సమాప్తి. సాయంత్రం గోదోహనం , శరత్ పౌర్ణమి గరుడ వాహన సేవ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

